ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి


తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -279 పేజీలు - 08 వెల - 04/- శుక్రవారం15 ఆగస్టు 2025

## 30 ఏళ్ల తర్వాత చరిత్ర
# తిరగరాశాం

**కష్టపడిన నేతలు, కార్యకర్తలకు అభినందనలు**

**జడ్పీటిసిల విజయంపై చంద్రబాబు హర్షం**



**అమరావతి,ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి::** రెండు చోట్లా టీడీపీ ఘన విజయంపై సీఎం చంద్రబాబు స్పందించారు. కడప జిల్లా టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశామని ఆయన ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు మిగతా2లో...



2లో

## గతంలో నామినేషన్ వేసే అవకాశం కూడా లేదు

**- పులివెందుల, ఒంటిమిట్ల విజేతలకు పవన్ అభినందనలు**

## బాబుతో రాహుల్‌ది హాట్‌లైన్
# టచ్ అంటారా?

**నిరూపించే దమ్ము ఉందా చెప్పండి: జగన్‌కు షర్మిల సవాల్**




**విజయవాడ, ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:** తెరవెనుక పొత్తులకు జగనే బ్రాండ్ అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. హాట్‌లైన్ అంటూ జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మోదీ, అమిత్‌షాతో జగన్‌దే హాట్ లైన్ టచ్ అంటూ విమర్శలు గుప్పించారు. ఆయనలా బలప్రదర్శన మిగతా2లో...

## ఆపరేషన్ సిందూర్
# చరిత్రాత్మకం

**రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు**

**ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం**

**ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా సాయుధదళాలు సిద్ధం**

**స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్**

**ద్రవ్యోల్బణం తగ్గుముఖం ..బలంగా ఆర్థిక వ్యవస్థ**

**స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము**



**న్యూఢిల్లీ,ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:** స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే మిగతా2లో...

## జగన్ ఇలాఖాలో
# టిడిపి పాగా

**- పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసీల్లో ఘన విజయం**

**- 30 ఏళ్ల తరవాత తొలిసారి పులివెందులలో గెలుపు**

**కడప,ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఉత్కంఠ రేపిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలకు తెరపడింది. నువ్వా...నేనా అంటూ.. రసవత్తరంగా సాగిన ఎన్నికల సమరంలో టిడిపి పైచేయి సాధించింది. మాటల యుద్ధాలు.. సవాళ్లకు ప్రతి సవాళ్లు.. ఘర్షణల మధ్య సాగిన ఎన్నికలకు ప్రజలు తీర్పు వెలువరించారు. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై టీడీపీకి ప్రజలు నీరాజనం పట్టారు. 30 సంవత్సరాల తర్వాత పులివెందుల గడ్డపై టీడీపీ తన సత్తా చాటుతూ విజయభేరి మోగించింది. అలాగే ఒంటిమిట్టలో నూ.. టీడీపీ భారీ విజయం సొంత మిగతా2లో...





2లో

## కాశ్మీర్ క్లౌడ్ బస్ట్‌లో 38 మంది మృత్యువాత

**భారీ వర్షంతో పలువురికి తీవ్ర గాయాలు**

**సహాయక చర్యలకు దిగిన ఎన్‌డిఆర్‌ఎఫ్ దళాలు**

# భారీ వర్షాలు.. ఉప్పొంగుతున్న చెరువులు

**జలాశయాల్లోకి పోటెత్తుతున్న వరద**

**ఏడుపాయల ఆలయం మూసివేత**

**హిమాయత్‌సాగర్ రిజర్వాయర్ 10 గేట్లు ఎత్తివేత**

**బ్రిడ్జిలపై నుంచి రాకపోకలు బంద్**



**హైదరాబాద్,ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:**

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో జలాశయాలు నిండుకుండల్లా మారాయి. చెరువులు, కుంటలు మత్తడి పోస్తుండటంతో రోడ్ల పై నుంచి వరద పారుతోంది. గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి. మహబూబ్‌నగర్‌లో జాతీయ రహదారి తెగిపోయింది. హైదరాబాద్‌లోనూ వరద నీరంతా జంట జలాశయాల్లోకి చేరుతోంది. హిమాయత్‌సాగర్ గేట్లను ఎత్తడంతో మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. వరద ప్రవాహం పలుచోట్ల రాకపోకలకు ఆటంకంగా మారింది. సింగూరు నుంచి నీరు విడుదల చేయడంతో ఏడుపాయల వనదుర్గా ఆలయం వద్ద వరద పోటెత్తింది. దాంతో ఆలయాన్ని తాత్కాలికంగా మూసేశారు. మూడ్రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ ప్రకటించడంతో అధికార యంత్రాంగం కూడా అప్రమత్తమైంది.



2లో

## దొంగ ఓట్లతో గెలవడం గెలుపేనా..?

## మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

- అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే ఈ దుస్థితి
- ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే కారణం
- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ కెటిఆర్, హరీష్ రావు



**హైదరాబాద్,ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:**

వరుసగా రెండు నెలల పాటు తెలంగాణ ద్రవ్యోల్బణం మైనస్‌లోకి పోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పతనానికి స్పష్టమైన నిదర్శనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శించారు.

## పులివెందులలో అధికార
# దుర్వినియోగం

**- ఈ ఫలితాలను ఎలా నమ్మమంటారు: రోజా**



**అమరావతి,ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:** పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నిక ల్లో టీడీపీ విజయం సాధించడంపై వైసీపీ నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా ఎక్స్ వేదికగా స్పందించింది. గడిచిన 2024 సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల జెడ్పీటీసీ మిగతా2లో...

# జగన్ ఇలాఖాలో టిడిపి పాగా

(మొదటి పేజీ తరువాయి)

చేసుకుంది. అయితే ప్రస్తుతం జరిగింది జడ్పీటీసీ ఉపఎన్నిక మాత్రమే. ఏడాది మాత్రమే పదవీ కాలం ఉంటుంది. అయినా రాజకీయ పార్టీలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రచారం చేశాయి. అందుకే ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పోటాపోటీగా సాగిన పులివెందుల ఉపఎన్నిక స్థానాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. జడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో 30 ఏళ్ల తర్వాత పులివెందుల గడ్డపై ఆమె విజయభేరి మోగించారు. వైకాపా అభ్యర్థి హేమంత్‌రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. వైకాపాకు 683 ఓట్లు లభించాయి. స్వతంత్ర అభ్యర్థులు, కాంగ్రెస్‌కు 100 లోపు ఓట్లు- లభించాయి. ఈ ఉప ఎన్నికలో 74 శాతం ఓటింగ్ నమోదైందని అధికారులు తెలిపారు. ఈ స్థానానికి తెదేపా, వైకాపా, కాంగ్రెస్ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులతో కలిపి 11 మంది బరిలోకి దిగారు. ఈ ఎన్నికలో లతారెడ్డి గెలుపొందినందుకు రాష్ట్ర బిసి సంక్షేమశాఖా మంత్రి సవిత అభినందించారు. ఈ విజయం కోసం కష్టపడ్డ కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలోనూ తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. రెండు రౌండ్లలో కలిపి వైసీపీ అభ్యర్థి సుబ్బారెడ్డికి 6,351 ఓట్లు- రాగా.. టీడీపీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డికి 12,505 ఓట్లు- వచ్చాయి. టీడీపీ మెజారిటీ 6,154కు చేరింది. ఒంటిమిట్టలో టీడీపీ గెలవడంతో ఆ పార్టీ నేతలు టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు.

# 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశాం

(మొదటి పేజీ తరువాయి)

జరిగాయి కాబట్టి.. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాగే ఒంటిమిట్ట గెలుపుపైనా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్నికల్లో కష్టపడి టీడీపీకి ఘన విజయాన్ని సాధించిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచారు. ఈ ఘన విజయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీ-డీపీ అభ్యర్థి ఘన విజయంపై మంత్రులతో మాట్లాడారు. కడప జిల్లాలోని టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పులివెందుల కౌంటింగ్‌లో 30 ఏళ్ల తర్వాత ఓటు- వేశామని ఓటర్లు స్లిప్ పెట్టారని .. అంటే అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయనేది ప్రజలు గమనించాలని సూచించారు. టీడీపీ నేతలు పులివెందుల విజయంపై ప్రజలను చైతన్యం చేసే విధంగా మాట్లాడాలని మార్గ నిర్దేశం చేశారు. పులివెందులలో జగన్ రెడ్డి అరాచకాల నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నారని నొక్కిచెప్పారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు ఓటు వేశారనేది ఏపీలో ప్రజలకు తెలియచేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరిగాయని కూడా చెప్పాలని మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు.

# గతంలో నామినేషన్ వేసే అవకాశం కూడా లేదు

**● పులివెందుల, ఒంటిమిట్ల విజేతలకు పవన్ అభినందనలు**

**అమరావతి,ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి బలపరిచిన తెలుగుదేశం అభ్యర్థులు సాధించిన విజయం ఆయా మండలాల ప్రజలకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఆయా మండలాల్లో విజయం సాధించిన లతారెడ్డి, ముద్దుకృష్ణారెడ్డిలకు అభినందనలు తెలిపారు. ఇదే సందర్భంలో రాష్ట్రప్రజలకు పవన్ పంద్రాగస్ట్ శుభాకాంక్షలు తెలిపారు. వైకాపా హయాంలో జరిగిన గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీసం నామినేషన్ కూడా వేయనీయలేదని ధ్వజమెత్తారు. నామినేషన్ వేద్దామనుకొన్నవారిపై దాడులు చేసి బెదిరింపులకు పాల్పడ్డారని పవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకగ్రీవాలకు వెసులుబాటు ఉంది కానీ, ఏకపక్షంగా సాగినప్పుడు ప్రజాస్వామ్యబద్ధమైన తీర్పు రాకపోవచ్చన్నారు. పులివెందులలో పోటీ- ఉండటం వల్లే.. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్లి తమ తీర్పు వెల్లడించారన్నారు. ఇప్పటి వరకు ఏకగ్రీవం పేరుతో ఎవరూ పోటీ-లో లేకుండా చేసుకుంటూ వచ్చారని, ఇప్పుడు ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికల్లో పోటీకి ఆస్కారం కలిగిందని వెల్లడించారు. మూడు దశాబ్దాల తరవాత స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు నచ్చినవారికి ఓటు- వేసుకోగలిగామని పులివెందుల ఓటర్లు చెప్పారంటే అక్కడ ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో రాష్ట్రమంతా అర్థం చేసుకుంటు-న్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీ-సీ ఉప ఎన్నికల్లో నియమావళి ప్రకారం నామినేషన్ల ప్రక్రియ సాగిందన్నారు. అభ్యర్థులు ప్రచారాలు చేసుకొన్నారని, ప్రజా తీర్పు స్పష్టంగా వెలువడిందని అన్నారు. ఈ ప్రక్రియ ఇష్టం లేని పార్టీ ప్రతి దశలో కవ్వింపు చర్యలకు దిగిందని విమర్శించారు. ఎన్నికలు సజావుగా సాగటం నచ్చక, అసహనంతో ప్రభుత్వంపై ఇష్టారీతిన వ్యాఖ్యలు చేశారన్నారు. పోలింగ్ సందర్భంలో హింసకు తావు లేకుండా చర్యలు చేపట్టిన పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు పవన్ అభినందనలు తెలిపారు.

# బాబుతో రాహుల్‌ది హాట్‌లైన్ టచ్ అంటారా?

(మొదటి పేజీ తరువాయి)

యాత్రలు చేసి... జనాలపై కార్లు ఎక్కించడం రాహుల్‌కు తెలియదని ఎద్దేవా చేశారు. ఈ దేశ పౌరుల కోసం, భారత రాజ్యాంగాన్ని కాపాడే పోరాటం రాహుల్‌దని అన్నారు. చంద్రబాబుతో రాహుల్ హాట్‌లైన్ టచ్ లేదని మేం నిరూపిస్తాం. జగన్‌కి దమ్ముంటే సవాల్‌ను స్వీకరించాలి. పచ్చ కామెర్లు సోకినోడి లెక్క ఉంది జగన్ తీరు. సొంత పార్టీ నేతలు తప్పుడు పనులు చేసి అరెస్ట్ అయితే పరామర్శకు జగన్ మాదిరిగా రాహుల్ వెళ్లడం లేదు. తెరవెనుక పొత్తులకు బ్రాండ్ జగనే. అందుకే అందరూ అలా ఉంటారని అనుకుంటున్నారు. జగన్‌దీ నీతి మాలిన రాజకీయం. మోదీకి వంగి వంగి దండాలు పెట్టారు. భాజపా తీసుకొచ్చిన అన్ని బిల్లులకు మద్దతిచ్చారు. మాణిక్యం ఠాగూర్ గురించి చాలా చులకనగా మాట్లాడి.. జగన్‌కు సభ్యత, సంస్కారం లేదని నిరూపించుకున్నారు. మాణిక్యం ఠాగూర్ అడిగిన సవాల్ పై మాత్రం చర్చ చేయలేదు. జగన్‌కి దమ్ములేదని అర్థమైంది. జగన్ మోదీకి హాట్‌లైన్‌లో ఉన్నాడు కాబట్టే దత్తపుత్రుడు అన్నాం. ఆయనకు దమ్ముంటే అసెంబ్లీకి వెళ్లి ప్రశ్నించాలి. ఓటు- చోరీపై పార్లమెంట్‌లో వివాదం జరుగుతుంటే నోరు మెదపరు. దేశ భవిష్యత్ కోసం రాహుల్ పోరాటం చేస్తుంటే విమర్శలు చేస్తారా ? మోదీకి మద్దతు ఇస్తున్నట్లు- మాట్లాడతారా ? మీదో పార్టీ...మీరొక నాయకుడని షర్మిల మండిపడ్డారు.

# మచైల్ మాత యాత్రలో అపశృతి: 22 మంది మృతి



**శ్రీనగర్::** జమ్మూ కశ్మీర్ రాష్ట్రం మచైల్ మాత యాత్రలో అపశ్రుతి చోటు చేసుకుంది. వరదల్లో కొట్టుకొని పోయి 22 మంది మృతి చెందారు. కిష్త్వార్ జిల్లాలో కుంభ వృష్టితో మచైల్ మాత యాత్రకు వెళ్లే దారిలో భారీ వర్షం పడడంతో భక్తులు వరదల్లో కొట్టుకొనిపోయి 22 మంది మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. మచైల్ మాత యాత్రను వెళ్లే భక్తులను నిలిపివేశారు. 65 మందిని రెస్క్యూ టీమ్ కాపాడారు. జమ్ము కశ్మీర్ భారీ వర్షాలు కురవడంతో కొండ ప్రాంతాలలో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు.

# ఆపరేషన్ సిందూర్ చరిత్రాత్మకం

(మొదటి పేజీ తరువాయి)

78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్ప ందన ఇదని, దీనితో మన సాయుధ దళా లు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండించింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు- హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించామని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు.ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్య్రం తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్య్రం తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు-ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం- 2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోందని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని తెలిపారు. దేశ స్వాతంత్య్రం కోసం మహనీయులు చేసిన త్యాగా లను గుర్తుచేశార న్నారు. అదేవిధంగా.. దేశ నిర్మాణ ంలో ప్రతి పౌరుడు భాగస్వామికావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# కాశ్మీర్ క్లౌడ్ బస్ట్‌లో 38 మంది మృత్యువాత

**● భారీ వర్షంతో పలువురికి తీవ్ర గాయాలు ● సహాయక చర్యలకు తిగిన ఎన్‌డిఆర్‌ఎఫ్ దళాలు**

**శ్రీనగర్,ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:** జమ్మూకాశ్మీర్ కిష్టావర్ జిల్లా పద్దార్ సబ్ డివిజన్ పరిధిలోని చిషోటీ- గ్రామ పరిసర ప్రాంతంలో గురువారం జరిగిన క్లౌడ బస్ట్‌లో 38 మంది మృత్యువాత పడ్డారని సమాచారం. ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంటున్నారు. మేఘ విస్ఫోటనం కారణంగా సంభవించిన మెరుపు వరదలతో 38 మంది మరణించారు. 75 మంది తీవ్రంగా గాయపడ్డారు. మాచైల్ మాతా యాత్ర మార్గంలో ఈ గ్రామం ఉండడంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. ఇక క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రికి జిల్లా యంత్రాంగం తరలించింది. మరో 70 మందిని సహాయక బృందాలు రక్షించాయి. మేఘ విస్ఫోటనం అనంతరం చోటు- చేసుకున్న పరిణామాలపై గవర్నర్, సీఎంలతో కేంద్ర మంత్రి అమిత్ షా ఫోన్ చేసి మాట్లాడారు. అలాగే ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్, భద్రతా దళాలు, పోలీసులు సంయుక్తంగా ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. అయితే ఈ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కిష్టావర్ డిప్యూటీ- కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనపై జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వరద కారణంగా 12 మంది మరణించడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటు-ంబాలకు సానుభూతి తెలిపారు.



అలాగే సహాయక చర్యలు తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ అధికారులకు గవర్నర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇంకోవైపు దేశ రాజధాని ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌లో ఎడతెరపి లేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ రోజు అంటే గురువారం ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో మరింతగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఇక హిమాచల్ ప్రదేశ్ అంతటా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశించిన నాటి నుంచి ఇప్పటివరకూ 241మంది మరణించారని ఆ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. వారంతా.. వర్షాధార విపత్తులతోనే మరణించారని వివరించింది.

# దొంగ ఓట్లతో గెలవడం గెలుపేనా..?

**అసలు ఓటర్లు ఇక్కడ ఓటే వేయలేదు**

**పులివెందుల ఫలితంపై అవినాశ్ రెడ్డి**

**పులివెందుల,ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:** పులివెందుల జడ్పీటిసి ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి లతారెడ్డి దొంగ ఓట్లు వేసుకుని గెలిస్తే అది గెలుపేనా? అని వైఎస్సార్ సిపి ఎంపి అవినాష్ రెడ్డి ప్రశ్నించారు. అసలు ఈ ఎన్నికలో నిజమైన ఓటర్లు పోలింగ్ బూత్ లకే



రాలేదని, టిడిపి నేతలు, కార్యకర్తలు దొంగ ఓట్లు- వేసుకున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ.. 'అసలు దీన్ని ఎలక్షన్ అంటారా?.. ఇంకేమైనా అంటారా?. మీరు గెలిచామని మీరు (టిడిపినేతలు) అనుకోవాల్సిందే తప్ప ప్రజలు అనుకునే అవకాశమే లేదు. ఎందుకంటే అసలు ప్రజలు ఓట్లు- వేస్తే కదా.. మీరు గెలిచాం అని చెప్పుకోడానికి?. మీ దొంగ ఓటర్లు కూడా మీరు గెలిచారు అని అనుకోరు. ఎందుకంటే జరిగిందతా వారికి తెలుసు కాబట్టి. వారితో ఓట్లు- వేయించలేదు కాబట్టి పులివెందుల మండల ఓటర్లు మీరు గెలిచారని అసలే అనుకోరు' అని అన్నారు. ప్రతిపక్ష పార్టీ ఏజెంట్లను, ఓటర్లను బూత్‌లోకి రానివ్వకుండా చేసుకున్న పోలింగ్‌ను ఎలక్షన్ అంటారా? అని ఆయన ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఎవ్వరూ నిరుత్సాహపడాల్సిన అవసరం లేదు. వీరికి గుణపాఠం చెప్పే రోజు వస్తుంది.. అప్పుడు నిజమైన ఓటింగ్‌తోనే వీళ్లకు గుణపాఠం చెబుదాం అని వ్యాఖ్యలు చేశారు.

# మైనస్‌లోకి తెలంగాణ ద్రవ్యోల్బణం

తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న అస్తవ్యస్త ఆర్థిక విధానాలతోనే తెలంగాణకు ఈ దుస్థితి వచ్చిందని ఆరోపించారు. తెలంగాణ చరిత్రలో తొలిసారిగా జూన్, జులై నెలల్లో ద్రవ్యోల్బణం మైనస్‌లో నమోదైందన్నారు. జులైలో రాష్ట్ర ద్రవ్యోల్బణం -0.44శాతం ఉండగా, జాతీయ సగటు-2.10శాతంగా ఉందని గుర్తు చేశారు. జూన్‌లో రాష్ట్రంలో -0.93శాతంగా ఉంటే, దేశవ్యాప్తంగా 1.55శాతంగా ఉందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ద్రవ్యోల్బణం తగ్గుదల మరింత తీవ్రంగా ఉందని కేటీఆర్ తెలిపారు. ద్రవ్యోల్బణం తగ్గడం సానుకూల సంకేతాలు కావన్న ఆయన.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు. ప్రజలు అత్యవసరాలకు మాత్రమే ఖర్చు చేస్తున్నారని, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాలన్నీ స్తంభించిపోయాయన్నారు. కొత్త ఉద్యోగాల కల్పన లేకపోవడం, ఆర్థిక కార్యకలాపాలు మందగించడమే ఈ పరిస్థితికి కారణమన్న ఆర్థిక నిపుణుల సూచనలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక కార్యకలాపాలను పూర్తిగా నిర్వీర్యం చేసిందని కేటీ-ఆర్ మండిపడ్డారు. ఒకప్పుడు దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణ ఇప్పుడు తిరోగమనంలోకి వెళ్లడం బాధాకరమని.. క్లూలెస్ కాంగ్రెస్ పాలనలో శక్తివంతమైన ఆర్థిక వ్యవస్థ నాశనమవుతోందని.. హోప్‌లెస్ గవర్నమెంట్, హోప్‌లెస్ గవర్నెన్స్ అంటూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఆశలు చూపించి మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. ఉద్యోగ కల్పనకు సంబంధించి ప్రభుత్వం దగ్గర ఎలాంటి స్పష్టమైన ప్రణాళిక లేదని ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఐటీ-, ఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల్లో దూసుకెళ్లిందని, ఇప్పుడు ఆ రంగాలన్నీ కుదేలయ్యాయని ఆరోపించారు. ఆర్థిక వ్యవస్థను మళ్లీ గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం వెంటనే సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కేటీ-ఆర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర భవిష్యత్తు అంధకారంలోకి పోకుండా ఉండడానికి తక్షణమే ఆర్థిక సంస్కరణలు, ఉద్యోగ కల్పన కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభించాలని సూచించారు.

# పులివెందులలో అధికార దుర్వినియోగం

(మొదటి పేజీ తరువాయి)



పరిధిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 62 శాతం ఓటు- శాతం సాధించింది.. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో జరిగిన ఎన్నికల్లో 62 శాతం ఓట్లు- సాధించిన పార్టీకి, వైఎస్ జగన్ అన్నకు అనుకూల వాతావరణం నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో 8.95 శాతం ఓట్లు రావడం ఏమిటో? అని రోజా ప్రశ్నించింది. ఇక, సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా అనుకూల గాలి వీచిన సమయంలో.. పులివెందుల జెడ్పీటీ-సీ పరిధిలో టీడీపీ 24 శాతం ఓట్లు సాధించింది అని ఆర్కే రోజా తెలిపింది. అలాంటి పార్టీకి ఎన్నికల హామీలు అమలు చేయకుండా, పులివెందుల మెడికల్ కాలేజీని అమ్మకానికి పెట్టిన.. ప్రతికూల పరిస్థితుల్లో 88 శాతం ఓట్లు- రావడం ఏమిటో? అని అడిగింది. అలాగే, ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులకు వరుసగా 0, 1, 2, 3, 4 ఓట్లు- రావడం అనుమానాలకు దారి తీస్తుంది అన్నారు. ఎన్నికల్లో పోటీ- చేసిన అభ్యర్థుల ఏజెంట్లు, వారి కుటుంబ సభ్యులు కూడా వారికి ఓటు వేయలేదా? అని ప్రశ్నించింది. ఇంకా విచిత్రంగా, పోటీ చేసిన అభ్యర్థి తన ఓటును కూడా తాను వేసుకోలేదు.. ఈ ఫలితాన్ని మన ం నమ్మాలా? అని మండిపడింది. అధికార దుర్వినియోగం, అవకతవకలతో పులి వెందుల తీర్పు ప్రజా తీర్పుఎలా అవుతుంది?అని మాజీ మంత్రి రోజా అడిగింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం15 ఆగస్టు 2025

# నంద్యాల కేంద్రంగా ప్రజాప్రతినిధుల నకిలీ లెటర్లతో మోసం.

## -పోలీసుల అదుపులో నకిలీ లెటర్లు తయారు చేసిన వ్యక్తి.

### -విచారణ జరుగుతుందన్న నంద్యాల వన్ టౌన్ పోలీసులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 14:** మోసానికి కాదేది అనర్హం అన్నట్లు నంద్యాల కేంద్రంగా ఏకంగా టి టి డి దర్శనం కోసం నకిలీ లెటర్ తయారు చేసి వేల రూపాయలకు అమ్ముకొని సొమ్ము చేసుకున్న వ్యక్తి పోలీసుల అదుపులో ఉన్నారని, భాధితుల ఫిర్యాదు మేరకు విచారణ చేస్తున్నామని నంద్యాల వన్ టౌన్ పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. నంద్యాల వన్ టౌన్ పరిధిలోని బైర్ మల్ వీధిలో అద్దెకు నివాసం ఉంటున్న ఈ. వెంకటేశ్వర్లు అను యువకుడు నంద్యాల జిల్లా, కర్నూలు జిల్లాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అధికారిక లెటర్లను పోలీ ఉండేలా నకిలీ లెటర్లు తయారు చేస్తూ, ఏకంగా ప్రజా ప్రతినిధుల సంతకాలు కూడా పోర్జరీ చేసి వాటిని ఉద్యోగ బదిలీలకు, కొత్త ఉద్యోగాలకు, ఏకంగా తిరుమల దర్శనం కోసం తయారు చేసి వేలాది రూపాయలు నకిలీ లెటర్లు అమ్ముకొని సొమ్ము చేసుకున్నట్లు భాధితులు గురువారం నంద్యాల వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మోసం నంద్యాల ఎంపీ లెటర్, సంతకంను పోర్జరీ చేసి తిరుమల శ్రీ వెంకటేశ్వర్లస్వామి దర్శనం కోసం వెళ్లిన బాధితులకు బుధవారం 13వ తేదీన తిరుమల టి టి డి జే ఈ ఓ కార్యాలయంలో వద్ద బయటపడింది. ఇది ఎంపీ లెటర్ కాదు, నకిలీ లెటర్ అని దర్శనం లేదని చెప్పడంతో మోసం బయట పడింది. వెలుగోడు మండలం గుంతకంధాల గ్రామానికి చెందిన ఈ. వెంకటేశ్వర్లు అను యువకుడు నంద్యాల పట్టణంలోని బైర్మల్ వీధిలో అద్దెకు ఉంటూ ఈ మోసానికి పాల్పడినట్లు భాధితులు నెల్లూరు జిల్లా వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితులే మోసం చేసిన వ్యక్తి వెంకటేశ్వర్లు ను నంద్యాల వన్ టౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసుల విచారణ లో వెంకటేశ్వర్లు నుంచి అనేక కొత్త కొత్త మోసాలు కూడా రాబట్టినట్లు తెలుస్తోంది. వెంకటేశ్వర్లు ఫోన్ డేటా ఆధారంగా బైర్మల్ వీధిలోని ఆయన అద్దెకు ఉంటున్న రూములో , ఆయన సొంత గ్రామం గుంతకంధాలలో కూడా పోలీసులు సోదాలు చేశారు. ఈ సోదాల్లో వెంకటేశ్వర్లు మోసాలు అనేకం ఉన్నట్లు తెలుస్తోంది. మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేరుతో కొందరికి ఉద్యోగాలకు నకిలీ మంత్రి లెటర్లు కూడా తయారు చేసినట్లు, మట్కా నెంబర్లు, ప్రజా ప్రతినిధుల పోర్జరీ సంతకాలు కొన్ని లెటర్లు గుర్తించినట్లు తెలుస్తోంది. పట్టణం లోని సౌజన్య కాంప్లెక్స్ లోని మీ సేవా కేంద్రంలో వెంకటేశ్వర్లు నకిలీ ప్రజా ప్రతినిధుల లెటర్లు ప్రింట్ తీసినట్లు విచారణలో తెలుస్తోంది.



### విచారణ జరుగుతుంది : వన్ టౌన్ సి ఐ సుధాకర్ రెడ్డి.

**బాధితుల ఫిర్యాదు మేరకు వెంకటేశ్వర్లు పై విచారణ చేస్తున్నాం. అన్ని విచారణ చేసి తెలుపుతాం.**

**యువత చెడు మార్గంలో నడువవద్దు. నరహరి విశ్వనాథ్ రెడ్డి.**

నంద్యాల ఎంపీ లెటర్, ఆమె సంతకం పోర్జరీ చేసి మోసానికి పాల్పడ్డ ఈ. వెంకటేశ్వర్లు పై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశామని, బుధవారం టి టి డి జే ఈ ఓ కార్యాలయం వద్ద నెల్లూరు జిల్లా కు చెందిన చంద్రకళ అను మహిళ కుటుంబం దర్శనం కోసం వెళ్లగా ఈ మోసం బయట పడిందని, యువత చెడు మార్గంలో వెళ్ళవద్దని, భాదితులకు పోలీసులు న్యాయం చేస్తారన్నా నమ్మకం ఉందని టీడీపీ నాయకులు, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి గురువారం చెప్పారు.

## ఎంపీ సంతకం ఫోర్జరీ చేసిన వ్యక్తిపై కేసు నమోదు.

### నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి ఎం. జావళి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 14:**



నంద్యాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ నందు 14వ తేదిన నంద్యాల టౌన్ తెలుగుపేటకు చెందిన బైరెడ్డి దినేష్ కుమార్ రెడ్డి సన్నాఫ్ నాగేశ్వర రెడ్డి అను అతను ఇచ్చిన పిర్యాధు ఏమనగా, నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి యొక్క సంతకమును వెలుగోడు మండలము గుంతకందాల గ్రామానికి చెందిన ఇరగబోయిన వెంకటేశ్వర్లు సన్నాఫ్ చిన్న పోలయ్య అను అతను సంతకము ఫోర్జరీ చేసి ఎంపీ పేరున తిరుమల దేవస్థాన ప్రత్యేక దర్శనము లెటర్ ప్యాడ్ తయారు చేసి నెల్లూరు జిల్లా కొవ్వూరు ప్రాంతానికి చెందిన జగదీష్ అనే వ్యక్తి నుండి %=ం% 1500/- లు వసూలు చేసి ఫోర్జరీ చేసిన లెటర్ ప్యాడ్ ను ఇచ్చి తిరుమల దర్శనానికి పంపించినాడు, దేవస్థాన అధికారి పిఆర్వో శంకర్ ద్వారా అందిన సమాచారము మేరకు అని తెలసి పిర్యాధు ఇవ్వగా నంద్యాల 1 టౌన్ పోలీసు స్టేషన్ నందు **Cr/No:80/2025 U/Sec 318(4),336(2),336(3),340(2)BNS** గా కేసు నమోదు చేసి దర్యాప్తు చెయ్యడము జరుగుతుంది.

## సీపీఐ రాష్ట్ర మహాసభలను.. జయప్రదం చేయండి.




**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె ఆగస్టు 14:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు ఈనెల 23 నుండి 25 వరకు ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలో జరగబోతున్నాయి భారత కమ్యూనిస్టు పార్టీ యి ఈ మహాసభలలో రాజకీయ సామాజిక అంశాలపై పాలక ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై దేశ సమైక్యత సమగ్రత కోసం ఉద్యోగ ఉపాధ్యాయ మస్యల కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ హామీల కోసం పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల పూర్తి కోసం పారిశ్రామిక అభివృద్ధి విద్యార్థి యువజన మహిళ దళిత మైనారిటీల సమస్యలపై ఉద్యమ కార్యాచరణ రూపొందించుకొని ముందుకెళ్లడానికి మహాసభలు జరుగుతున్నాయి మహాసభలలో ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే.కామ్రేడ్ కే. రామకృష్ణ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ.జాతీయ కార్యదర్శి కామ్రేడ్. డి.రాజా సిపిఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కే నారాయణ తెలంగాణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి.. కొత్తగూడెం ఎమ్మెల్యే కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు అనేకమంది ప్రముఖులు పాల్గొంటారు ఒంగోలులో జరిగే 28వ రాష్ట్ర మహాసభలలో కార్మికులు కర్షకులు ఉద్యోగులు విద్యార్థులు యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి శివయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఏ సుబ్బారెడ్డి ఏఐయుటిసి జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ శివ బాలకృష్ణ అవుకు సీపీఐ శాఖ కార్యదర్శి నాగాంజనేయులు ఏఐటీయూసీ నాయకులు కుల్లాయి స్వామి హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## చెంచు గూడెంలో చిన్నారిపై చిరుత దాడి.

### దోర్నాల - శ్రీశైలం రహదారిపై నిరసన తెలిపిన చెంచులు.

**ఆంధ్ర ప్రగతి శ్రీశైలం ఆగస్టు 14:**



శ్రీశైలానికి 12 కి.మీ దూరంలోని చిన్నారు పట్ల చెంచుగూడెంలో చిరుతపులి దాడి చేసిన ఘటన కలకలం రేపింది. ప్రకాశం జిల్లా దోర్నాల మండలం చిన్నారుట్ల చెంచు గూడెంలో బుధవారం అర్ధరాత్రి నిద్రిస్తున్న కుడుముల అంజయ్య, లింగేశ్వరి దంపతులకు చెందిన చిన్నారి(3)పై చిరుతపులి దాడి చేసింది. సమీప అడవి నుంచి వచ్చిన చిరుతపులి తల్లి పక్కన నిద్రిస్తున్న చిన్నారిని ఈడ్చుకెళ్లింది. అక్కడే ఉన్న తండ్రి కేకలు వేసి చిరుతను వెంబడించడంతో.. గ్రామ శివారులో చిన్నారిని వదిలేసి వెళ్లింది. చిరుతపులి దాడిలో గాయపడిన చిన్నారిని సున్నిపెంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.సుమారు 70 ఏళ్లకు పైగా చిన్నారుట్ల గూడెంలో నివసిస్తున్నప్పటికి ఐటీడీఏ అధికారులు విద్యుత్ సౌకర్యం కల్పించడం లేదని చెంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దోర్నాల – శ్రీశైలం రహదారిపై వెళుతున్న ఆర్టీసీ బస్సులు, వాహనాలను నిలిపివేసి గంటపాటు నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న దోర్నాల అటవీ, పోలీసుశాఖ అధికారులు వచ్చి చెంచులతో చర్చించి ఆందోళనను విరమింపజేశారు.

## అంగరంగ వైభవంగా ఇనుకుల వారి వివాహ వైభోగం.



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల ఆగస్ట్ 14:** సిరివెళ్లమండల పరిధిలోని కోటపాడు గ్రామానికి చెందిన ఇనుకుల సుబ్బరాయుడు లక్ష్మి నరసమ్మ దంపతుల కుమారుడు సుభదుర్గ వెంకటేశ్వర్లు మహాలక్ష్మి గారి వివాహం అత్యంత వైభవంగా జరిగింది. కోటపాడు గ్రామ సమీపంలోని కేసి కెనాల్ కాలువ కట్ట పై గల కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో వివాహ వేడుక బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అతిరథ మహారథుల సమక్షంలో నూతన వధూవరులు మూడుముళ్ల బంధంతో ఒకటయ్యారు.

పెద్ద సంఖ్యలో వివాహానికి తరలివచ్చిన బంధుమిత్రులు నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంగళ వాయిద్యాలు భాజా భజంత్రీలు వేద పండితుల ఆశీర్వచనాల మధ్య మూడు ముళ్ళు ఏడడుగుల బంధంతో పంచభూతాల సాక్షిగా ఒక్కటైన నూతన దంపతులను మనసారా ఆశీర్వదించారు.నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఆదర్శ దంపతులుగా వర్ధిల్లాలని సూచించారు.వివాహానికి హాజరైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ఆహ్వానం పలుకుతూ మంచి ఆతిథ్యం కల్పించి అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమం లో బంధుమిత్రులు శ్రేయోభిలాషులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల పై అవగాహణ అవసరం.

### సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.



పి. మహమ్మద్ రఫి,సామాజిక కార్యకర్త ,డోన్

**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 14:** ఆగష్టు నెల జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా, నేడు చాలామంది పొట్టలో ఏదో ఒక రకమైన క్రిములతో బాధపడుతున్నారు. ఏక కణ జీవులు మొదలుకుని నులి పురుగులు వరకు అనేక రకాలుగా ఉంటాయి. సాధారణంగా చిన్న పిల్లల్లో నులి పురుగుల సమస్య ఎక్కువగా ఉంటుంది. పెద్దల్లో కూడా కనిపిస్తుంటాయి. కొంతమందిలో నులిపురుగులు ఉన్న బయటకు ఎలాంటి లక్షణాలు కనిపించకపోవచ్చు. అయితే దీర్ఘకాలికంగా కడుపులో పురుగులు ఉన్నపుడు శరీరానికి అవసరమైన పోషకాలు అందకపోవడం ఫలితంగా బలహీనంగా కనిపించడం జరుగుతుంది. రోగ నిరోధక శక్తి తక్కువగా వుండేవారిలో ఈ సమస్య ఎక్కువగా చూడవచ్చని వైద్యనిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.కారణాలు:– కలుషితమైన ఆహారం తీసుకోవడంవలన, చేతులు పరిశుభ్రంగా ఉంచుకోకపోవడం, పూర్తిగా ఉడకని మాంసం తినటంవలన,కలుషిత నీటి ద్వారా వ్యాపిస్తుంటాయని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.లక్షణాలు:– మలద్వారం దగ్గర దురదగా ఉంటుంది. ఎంత తిన్నా కూడా బరువు పెరగకపోవడం, క్రమ క్రమంగా బరువు తగ్గిపోవడం, కడుపులో నొప్పి తరచుగా రావడం, తిన్న ఆహారం సరిగా జీర్ణం కాకపోవడం మానసికంగా, శారీరకంగా అస్థిమితంగా ఉండటం, మలవిస్జరన అనంతరం చూసినట్లయితే చిన్న చిన్నగా పురుగులు అగుపడటం, మలబద్ధకం, వికారం, వాంతులు, కడుపులో గ్యాస్ పేరుకున్నట్లు అనిపించడం, రాత్రి సరిగా నిద్రపట్టకపోవడం, రక్తహీనత ఏర్పడటం, శారీరకంగానూ,మానసికంగానూ ఎదుగుదల లోపించడం జరుగుతుంది.చర్మంపై దద్దుర్లు, చర్మం చిట్లినట్లు మారడం మొదలగు లక్షణాలు కన్పించిన వెంటనే వైద్యనిపుణులను సంప్రదించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారుజాగ్రత్తలు:– పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం. సరిగా ఉడికించిన ఆహారం తీసుకోవడం. ముఖ్యంగా మాంసం బాగా ఉడికిన తరువాత తీసుకోవాలి. పరిశుభ్రమైన నీళ్ళు త్రాగడం. ఆరు బయట మల మూత్ర విసర్జన చేయకుండా ఉండటం, ఇంట్లోకి ఈగలు ఇతర పురుగులు రాకుండా చూడటం, కాలకృత్యాలు తీర్చుకున్న తర్వాత, ఆహారం తీసుకునేముందు చేతులను సబ్బుతో శుభ్రంగా ఉంచుకోవడం.పిల్లలు నోటిలో చేతులు పెట్టుకోవడం, గోళ్ళు కొరకడం లాంటివి చేయనియ్యకపోవడం, బయట చిరుతిండ్లు మానివేయాలి. పురుగులు ఉన్నాయని అనుమానం వచ్చిన వెంటనే వైద్యుణ్ణి సంప్రదించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

# డోన్ పోలీసులపై కరపత్రం విడుదల చేస్తాం..!

### సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శిఎన్. రంగనాయుడు.




**ఆంధ్ర ప్రగతి డోన్ ఆగస్టు 14:**అక్రమాలను గాలికి వదిలేసిఅధికారపార్టీకి కొమ్ముకాస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే డోన్ పోలీసులపై కరపత్రం విడుదల చేస్తామని సీపీఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు స్పష్టం చేశారు. గురువారం డోన్ పట్టణం లోని సీపీఐ కార్యాలయంలో డోన్ మండల కార్యదర్శి బి. నారాయణ అధ్యక్షతన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు చట్టం ప్రకారం నడుచుకోవాలని, అంబేద్కర్ రాజ్యాంగం అందరికి సమానంగా హక్కులు ప్రాసాడున్నారు. అయితే డోన్ నియోజకవర్గంలో అందుకు భిన్నంగా వ్యవహారిస్తూ అధికారపార్టీకి అనుకూలంగా మారారారని ఆరోపించారు. ఏదైనా సమస్య వచ్చి స్టేషన్ కు వెళ్తే అధికార పార్టీ నాయకులు దగ్గరికి వెళ్ళమని ఉచిత సలహాలు సూచనలు ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. అధికార పార్టీ అండతో సామాన్య ప్రజల గొంతు నొక్కలని చూస్తే సహించమని వారికి అండగా ఎర్రజెండా ఉంటుందన్నారు. గతంలో అప్పటి అధికార పార్టీ నాయకుల మాటలు విని ప్రజలను ఇబ్బందులకుగురిచేస్తే...విన్న జె జె మురలి కి వ్యతిరేకంగా సీపీఐ పార్టీ ఉద్యమాలు చేసి ఆయనను బదిలీ చేసేంతవరకు పోరాటం చేశామన్నారు. వైసీపీ ప్రభుత్వంలో అప్పటి రూరల్ ఎస్ఐ సురేష్ కు ఎస్పై చంద్రబాబుకువ్యతిరేకంగా ధర్నా చేశామన్నారు. ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తున్న సిపి ఐ పార్టీ దే అన్నారు పట్టపగలే వెంకట నాయన పల్లె దగ్గర ఒక్క మహిళా కానిస్టేబుల్ ని హత్య చేస్తే ఆరోజు సిపిఐ పార్టీ అండగా నిలిచిందని వాటిపైన అనేక ధర్నాలు చేశామని అన్నారు అధికారం అడ్డుపెట్టుకొని ప్రజలను ఇబ్బందులు గురిచేసిన జిల్లాఎస్పి సీతారామాంజనేయులు, రఘువీరా రెడ్డిలపై విచారణ జరుగుతుందన్నారు. కావునా గతాన్ని గుర్తించి పోలీసులు నడుచుకోవాలన్నారు. డోన్ నియోజకవర్గంలో ఇసుక మాఫియా, మట్కా, రేషన్ బియ్యం,లిక్కర్ ఆసాంఘిక కార్యక్రమాలువంటి వాటిని అరికట్టాలన్నారు. అంతే కానీ ప్రజలను ఇబ్బందులు గురిచేస్తే కరపత్రం విడుదల చేస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె. రాధాకృష్ణ, కౌన్సిలర్ పి. సుంకయ్య, పట్టణ కార్యదర్శి మోట రాముడులు పాల్గొన్నారు.

# జిల్లాలో నీటి సంరక్షణ పనులు విరివిగా చేపట్టాలి.

**వర్షపు నీరు వృధా కాకుండా భూమిలో ఇంకేటట్లు చూడాలి.**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 14:** జిల్లాలో నీటి సంరక్షణ పనులు విరివిగా చేపట్టి భూగర్భ జలాలు పెంచేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులకు సూచించారు.

గురువారం విజయవాడ సచివాలయం నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, నీటి వినియోగదారుల సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు మరియు ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు, నీటిపారుదల శాఖ అధికారులతో భూగర్భజలాలసంరక్షణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్ విసీ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, జేసి విష్ణు చరణ్, నీటి వినియోగదారుల సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు, నీటిపారుదల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారిగణియా మాట్లాడుతూ....జిల్లాలో నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి భూగర్భ జలాలు పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో జిల్లాలోని చెరువులు, కుంటలు, చిన్నపాటి మరమ్మతులకు గురైన వెంటనే మరమ్మత్తు పనులు చేయించాలన్నారు. భూగర్భ జలాల సంరక్షణ మన అందరి బాధ్యతని సాగునీటి సంఘాల వినియోగదారుల సంఘాల అధ్యక్షులు, సభ్యులు, ఇరిగేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి భూగర్భ జలాల స్థాయి పెంపుదలకు కృషి చేయాలన్నారు. ప్రధానంగా వర్షపు నీటిని నిల్వ చేయడానికి రైన్‌వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు ప్రోత్సహించడం, చెరువుల్లో పూడికతీత పనులు, చెక్ డ్యామ్ లు, ఫారం పాండ్ల నిర్మాణాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. అలాగే ఆ గ్రామంలో కురిసిన వర్షపు నీరు అక్కడే ఇంకిపోయేలా పనులు చేపట్టలన్నారు. ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో నీటి సమస్య ఉండదన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు చెక్ డామ్ లు , సోక్ ఫిట్స్, ఫామ్ ఫాండ్స్ ఏర్పాటు చేయించి గ్రౌండ్ వాటర్ పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇకనుంచి ప్రతి గ్రామంలో కురిసిన వర్షపు నీరు అక్కడే ఇంకిపోయేలా నీటి సంరక్షణ పనులు చేపట్టినట్లయితే ఎక్కడ నీటి సమస్య ఉండదన్నారు. కావున అధికారులు నీటి సంఘాల సభ్యులు నీటి ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో నీటి సంరక్షణ పనులు విరివిగా చేపట్టాలన్నారు.

## కృష్ణాష్టమి రోజున గోపూజా కార్యక్రమాలు.

**డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, తితిదే.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఆగస్టు 14:**




ఈ నెల 16న శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో నాలుగు కేంద్రాలలో గోపూజ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. నంద్యాల పట్టణం పద్మావతి నగర్ లోని శ్రీకృష్ణ మందిరం మరియు కోవెలకుంట్ల మండలం రేవనూరు గ్రామంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానంనందు, కల్లూరు మండలం, పెద్దటేకూరులోని శ్రీ రుక్మిణి పాండురంగ స్వామి దేవస్థానము మరియు గోశాల నందు, ఆదోని మండలం సలకలకొండ నందు ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు, ఇందుకు సంబంధించిన బ్యానర్లను స్థానిక ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ మందిర నిర్వాహకులు విజయ చంద్రుడు, ధర్మ ప్రచారకులు జయదేవానందస్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్పందించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ టెండర్లకు ఆదేశం.

**బురదమయంగా బడి బాట. -వర్షం వచ్చిందంటే విద్యార్థుల అవస్థలు వర్ణనాతీతం.**

**కథనంపై స్పందించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ..టెండర్లకు ఆదేశం.**





ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల ఆగస్ట్ 14: మండల పరిధిలోని రాజనగరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లాలంటే బురద గుంటలో ప్రయాణం చేయాల్సి వస్తున్నదని వర్షం వచ్చిందంటే సర్కస్మిట్ చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని విద్యార్థుల అవస్థల గురించి రాసిన కథనానికి ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ స్పందించారు. 15 లక్షల రూపాయల నిధులు రహదారి నిర్మాణానికి మంజూరు చేసి టెండర్లకు ఆదేశించారు. ఈ సందర్భంగా మట్టి రోడ్డుపై వర్షాకాలంలో అవస్థలు పడుతూ పాఠశాలకు వెళ్లి విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన పరిస్థితి ఉండేదని ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు తమ గ్రామం నుండి రాజనగరం గ్రామానికి రహదారి నిర్మాణానికి నిధులు విడుదల చేయడం హర్షించదగ్గ విషయమని బృందావనం మరియు రాజనగరం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఎంఎల్ఏ గారి సహకారముతో 15 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని టెండర్ ప్రక్రియ పూర్తి అయిపోగానే రహదారి నిర్మాణం చేపడతారని ఎంపీటీసీ కుందూరు మోహన్ రెడ్డి పేర్కొన్నారు. టెండర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించినట్లు కుందూరు మోహన్ రెడ్డి పేర్కొన్నారు.

## మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసిన నంద్యాల స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ.



**ఆంధ్ర ప్రగతి బనగానపల్లె ఆగస్టు 14:** గురువారం నాడు బనగానపల్లె క్యాంప్ ఆఫీస్ లో రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని కలిసిన నంద్యాల స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ పి. శ్రీనివాసులురెడ్డి. ఇటీవల నంద్యాల స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో.. నేడు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన పి. శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు రక్షణ కల్పించడం వంటి అంశాలపై ఆరాతీసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి.

# ఇది ప్రజాస్వామ్యం గెలిచి, నిలిచిన రోజు.

**-జడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపు కూటమి ప్రభుత్వానిది కాదు.. ప్రజాస్వామ్య వాదులందరిది.**

**- రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్**

**ఇంతటి గొప్ప మార్పుకు శ్రీకారం చుట్టిన ఒంటిమిట్ట, పులివెందుల ప్రజలకు ప్రత్యేక అభినందనలు. - మంత్రి ఎన్ఎండి ఫరూక్ , ఎన్ఎండి ఫిరోజ్.**







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 14:**
ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో గత 14 నెలల కూటమి ప్రభుత్వ సంక్షేమ, సుపరిపాలన %-% అభివృద్ధిపై నమ్మకం ఉంచి ఒంటిమిట్ట, పులివెందుల జడ్పిటిసి లను గెలిపించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ధన్యవాదములు తెలియజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు బాణాసంచా కాల్చి , స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ గెలుపోటములకు అతీతంగా పులివెందుల్లో నియంతృత్వ ఏకగ్రీవాలకు చరమగీతం పాడిన రోజే తెలుగుదేశం పార్టీ మానసికంగా గెలిచేసిందని నేడు జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి వయుస్సు గురించి పాప పుణ్యాల గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుంది ఉందని , జగన్ మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యం, ఎన్నికల్లో అరాచకం అంటూ మాట్లాడుతుంటే చిన్నపిల్లలు సైతం నవ్వుకుంటున్నారని . నియంతృత్వ ఏకగ్రీవాల నుంచి బయటపడి పులివెందుల ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకున్న రోజే మా గెలుపు ఖాయమయ్యిందని అసలు పులివెందుల చరిత్రలో ఎన్నికలే జరగని పరిస్థితి నుంచి నేడు ఎన్నికలు జరగడం, ప్రజాస్వామ్య పద్దతిలో ప్రజలు స్వేచ్ఛయుత వాతావరణంలో ఓటింగ్ లో పాల్గొనడం తమకు నచ్చిన ప్రతినిధిని ఎన్నుకోవడం శుభాపరిణామని పులివెందుల చీకటి అధ్యాయానికి తెరపడిన రోజు ఇదని..ఇప్పటికైనా వైసీపీ పార్టీ, జగన్ మోహన్ రెడ్డి కళ్లు తెరవాల్సిన అవసరం ఉందని వైయస్సార్సీపి లాంటి అప్రజాస్వామ్యవాదులకు, అరాచక శక్తులకు ఈ ఎన్నికల ఫలితం నిజంగా చెంపపెట్టులాంటిదని తెలిపారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి...

**టీ తాగుతూ మాట్లాడుకుందాం - ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కె నాగేంద్రప్ప**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 14:**
రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాన్ని అన్వేషిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్యనారాయణ నూతనంగా రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభమైనది అని, ఈరోజు రోడ్లు మరియు భవనాల శాఖ కార్యాలయంలో రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఉద్యోగులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఉద్యోగుల బకాయిలు పరిష్కరించాలని సమస్యల తోరణం తో ధర్నాలకు వెళితే ఉద్యోగులను దేశ ద్రోహుల భావించి మన రాష్ట్ర అధ్యక్షులు కె ఆర్ సూర్యనారాయణ ని అరెస్టు చేసే ప్రయత్నం చేశారన్నారు. అయితే ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేయని ప్రభుత్వాలు మనకెందుకని మనం నూతనంగా కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పైబడిన ఇంకా ఉద్యోగుల సమస్యలపై స్పందించకపోవడం ఆవేదన కలిగిస్తున్నది అన్నారు. ఇప్పటికే ఉద్యోగులకు సుమారు 35 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం బకాయి ఉందని ఈ మొత్తాన్ని ఎలా చెల్లిస్తారో అర్థం కావడం లేదన్నారు. అందుకని జిల్లా కేంద్రాలు, పరిసర మండలాల్లో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను ఇళ్ల స్థలాల రూపంలో ఉద్యోగులకు ఇచ్చి వారికి ఇవ్వాల్సిన బకాయిలను జమ చేసుకోవడం వలన ఇటు ఇల్లు నిర్మించుకోవాలన్న ఉద్యోగుల కల అటు ప్రభుత్వ బకాయిలు రెండు నెరవేరుతుందని రాష్ట్ర అధ్యక్షులు అభిప్రాయమని నాగేంద్రప్ప పేర్కొన్నారు. దీంతోపాటు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తున్న ఏకైక సంఘం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘమే అన్నారు. రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం కార్యక్రమంలో కూడా ఏదైనా ఉద్యోగ సమస్యలు ఉంటే తమ సంఘం దృష్టికి తీసుకువస్తే సత్వరం జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కారం కి కృషి చేస్తానని జిల్లా అధ్యక్షులు హామీ ఇచ్చారు. ప్రభుత్వంపై వ్యతిరేకంతో తాము ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడం లేదని ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఉద్దేశంతోనే సానుకూలంగా రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్రమం ద్వారా ఉద్యోగుల సమస్యలను కూటమి ప్రభుత్వం దృష్టికి తీసుకెళుతున్నామని ఆయన అన్నారు. గడచిన ఐదు సంవత్సరాల కాలంలో రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఇంతవరకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందలేదని వారు వారి పిల్లలకు వివాహాధి కార్యక్రమాలు చేసుకోలేక నానా ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాలను ప్రభుత్వం గుర్తించి సత్వరం ఉద్యోగుల బకాయిల చెల్లింపుకు మార్గాన్ని ఆలోచించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి శ్రీనివాసులు ఉపాధ్యక్షులు ఫక్రుద్దీన్, కార్య నిర్వహణ కార్యదర్శి శేఖర్, సంఘం సిటీ అధ్యక్షులు సత్యం, సంయుక్త కార్యదర్శి విజయ్ కుమార్ , ఇతర ఉద్యోగులు మరియు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.





**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ ఆగస్టు 14:**
ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని రైతులతో కలిసి సుమారు 150 ట్రాక్టర్లతో ర్యాలీ చేపట్టిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియర్యాలీ అనంతరం మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన రైతుల సమావేశంలో మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెప్పిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా అన్నదాత సుఖీభవ పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు అకౌంట్ లో వేస్తానని చెప్పిన మాట ప్రకారం మొదటి విడుత 7000 రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని అని అన్నారు. రాయలసీమలోని తెలుగుగంగ, కేసి కెనాల్ ఆయకట్టు ఎక్కువ ఉన్న నియోజకవర్గం మన ఆళ్లగడ్డ నియోజకవర్గం అని ఆయకట్టు కింద ఉన్న రైతులకు ప్రతి రైతుకు చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వంలో సాగునీటి సలహాదారులుగా ఉన్న ప్రభాకర్ రెడ్డి, కొడుకు ఆళ్లగడ్డ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఉండి రైతులకు ఏం న్యాయం చేయలేకపోయారని మనం అధికారంలో లేకపోయిన కూడా రైతుల కోసం పోరాడి రైతు పక్షాన నిలబడి రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందేలాగా కృషి చేశామని అది తెలుగుదేశం పార్టీ కి, భూమా కుటుంబానికి రైతుల పైన ప్రేమ అని తెలిపారు.

రైతులకు ఎటువంటి సమస్య వచ్చిన తెలుగుదేశం పార్టీ భూమా కుటుంబం ఎప్పుడు అండగా నిలుస్తుందని రైతులందరికీ భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ.

# నిజాయితీగా పాలన చేస్తున్నామా

## కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆలోచన చేయాలి

79వ స్వాతంత్ర్య దినోత్సవం



ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:

భారతదేశం జరుపుకుంటున్న వేళ..పాలకులు, ప్రభుత్వసంస్థలు ఆత్మవిమర్శచేసుకుని ముందుకు సాగాల్సి ఉంది. మనం నిజాయితీగా పాలన చేస్తున్నామా అని కేంద్ర, రాష్ట్ర పాలకులు ఆలోచన చేయాలి. ఇన్నేళ్లయినా ఇంకా దరిద్రం తొలగిపోలేదు. ఇన్నేళ్లయినా ఇంకా పేదలు పేదలుగా ఉండి పోతున్నారు. పెద్దలు మరింత పెద్దలుగా మారుతున్నారు. ఆస్తులు, అంతస్తులు, డబ్బులు కొద్ది మంది వద్దే పరిమితం అవుతున్నాయి. ఇలా ఎందుకు జరుగుతుందో ఆలోచన చేయాలి. పేదల ఆకలి తీర్చే పేరుతో దుబారాలు చేస్తున్నారు. రాజకీయ నేతలు తమ విలాసాలకు ప్రజాధానం వృధా చేస్తున్నారు. పెన్షన్లు పంచడానికి విమానాలు, ప్రత్యేక హెలికాప్టర్లు ఎక్కి ఊరేగుతున్నారు. 43 ఏళ్ల క్రితం కిలో రెండు రూపాయల బియ్యం ఇస్తే... ఇప్పుడు దాని ధర రూపాయికి పడిపోయింది. ఇలా అన్ని సరుకుల ధరలు పడిపోయాయా అంటే లేదు. పేదలు ఇంకా ఉన్నారంటే పాలకుల అసమర్థతగానే చెప్పుకోవాలి. సామాజిక సంక్షేమ పథకాల దుర్వినియోగం వంటి ఆరోపణలతో ఇటీవల ప్రజాస్వామ్య సమగ్రతపై నీలినీడలు కమ్మేశాయి. పాలన సక్రమంగా సాగడం లేదనడానికి ఈ పథకం ఒక్కటి చాలు. ఇకపోతే 79 ఏళ్ల తరవాత కూడా స్వేచ్ఛగా ఓటేయలేకపోతున్నాం. మనం ఓటేయడానికి వెళ్లే సరికి ఆ ఓటు ఎవరో ఒకరు వేసి పోతున్నారు. ఇదంతా కేవలం ఎన్నికల సంఘం అనుసరిస్తున్న లోపభూయిష్ట విధానంగానే చూడాలి. ఎందుకంటే పక్కాగా ఓటరు కార్డు నేటికీ అమల్లోకి రాలేదు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటేయాలన్న ఆంక్షలు లేవు. ఈ రెండు అమలయితే ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. ఒకటి పక్కాగా ఓటరుకార్డు ఉండాలి. ప్రతి ఒక్కరూ విధిగా ఓటేయాలి. ఈ రెండు అంశాలపై ఎన్నికల సంఘం దృష్టి పెట్టాలి. ఆధార్, పాన్ కార్డు తరహాలో ఓటుకు పక్కా పర్మినెంట్ నంబరు ఉంటే ఇక దొంగ ఓట్ల ప్రసక్తి రాదు. 79వ స్వాతంత్ర్య దినోత్సవంజరుపుకుంటున్న వేళ ఎన్నికల సంఘం ఈ రెండు అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. పాలకులు తామే నిరంతరంగా అధికారంలో ఉండేందుకు నానాగడ్డీ కరుస్తున్నారు. అదే ఇప్పుడు దొంగ ఓట్లు, బూతుల క్యాప్చర్ వంటి సమస్యలకు దారితీస్తోంది. దీనిని నివారించగలగాలి. దేశంలో ఓటరు జాబితాల తయారీ, సవరణ కసరత్తును చేపట్టే అధికారం ఎన్నికల సంఘాని ఉంది. ఇది నిరంతర ప్రక్రియ కూడా. ఓటరు జాబితాను ఏటా సవరించడంలో తప్పు లేదు. అయితే పర్మినెంట్ ఓటరు కార్డు ద్వారా చనిపోయిన వారి పేర్లు తొలగించేందుకుమాత్రమే సవరణ జరగాలి. 18 ఏళ్లు నిండిన వారు విధిగా ఓటరుగా నమోదు చేయించే ప్రక్రియ రావాలి. అంతే తప్ప ఓటరు జాబితా సవరణను పెద్ద తతంగంగా చేయరాదు. పర్మినెంట్ ఓటర్ కార్డు వస్తే..నిరంతరంగా మార్పులు చేర్పులు చేయాల్సిన అసరం రాకపోవచ్చు. ప్రపంచం లోనే అతిపెద్ద ప్రజాస్వామ్యదేశంగా భారతదేశం ఖ్యాతిని పొందింది. లక్షలాది మంది స్వేచ్ఛగా, నిష్పాక్షికమైన ఎన్నికల ద్వారా సమర్థులైన నాయకులను ఎన్నుకునే అవకాశం మనదేశంలోనే ఉంది.

శక్తివంతమైన ఎన్నికల పక్రియకు చాలా కాలంగా ప్రశంసలు పొందింది. అయితే, ఓటర్ల జాబితాలో అవకతవకలు, జెర్రీ మాండరింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ట్యాంపరింగ్ వంటి ఆరోపణలు తరచూ వస్తున్నాయి. ఇవన్నీ తప్పకుండా సమీక్షించాల్సిన అసవరం ఉంది. భారత ప్రజాస్వామ్యంపై వాటి ప్రభావం, ఎన్నికల పక్రియలో ప్రజల విశ్వాసాన్ని పునరుద్ధరించేందుకు తక్షణ సంస్కరణలను పరిశీలించాల్సిందే. ఇటీవల బీహార్‌లో ఓటర్ల సవరణ సందర్భంగా పెద్ద ఎత్తున ఓటర్ల జాబితా తారుమారు జరిగాయనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై ప్రతిపక్షాలు ఆందోళనకు దిగాయి. నకిలీ ఓటర్లు లేదా చెల్లని చిరునామా గల ఓటర్లు, ఒకే అడ్రస్‌లో నమోదు చేసుకున్న బల్క్ ఓటర్లు, గుర్తించలేని ఫోటోలు ఉన్న ఓటర్లు, నకిలీలు, మొదటిసారి ఓటర్లను నమోదు చేసే ఫారం 6 దుర్వినియోగం వంటివాటిపై ఇసి నిష్పక్షపాతంగా విచారణ చేయాలి. ఇవన్నీ చక్కబెట్టుకుం టూనే.. స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించాల్సిన బాధ్యత భారత ఎన్నికల కమిషన్ పైన ఉంది.

అయితే తరచూ వస్తున్న ఇలాంటి ఆరోపణలపై స్పందించకపోవడంతో తీవ్రవిమర్శలు ఎదుర్కొంటోంది. ఇది ఎన్నికల కమిషన్ నిష్పాక్షికత, పారదర్శకత పట్ల అనుమానాలను లేవనెత్తుతోంది. స్పష్టంగా చదువ గలిగే ఓటర్ల జాబితాను అందించేందుకు నిరాకరించడం మరిన్ని అనుమానాలను రేకెత్తిస్తోంది. ఒక పార్టీకి అనుకూలంగా నియోజకవర్గ హద్దులను తారుమారు చేసే పద్ధతిపైనా ఇసి దృష్టి సారించాలి. తమకు అనుకూలమైన ఫలితాలు రాబట్టేందుకు నియోజకవర్గాల రూపురేఖలు మార్చేందుకు ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలకులు వ్యూహాత్మకంగా కొత్త ఓటర్లను చేర్చడమో, తొలగించడమో చేస్తున్నట్లు తరచూ ఆరోపణలు వస్తున్నాయి. ఓటర్ల జనాభాలో చిన్నమార్పు ఫలితాలను నిర్ణయించే అవకాశం ఉంటుంది. డీలిమిషన్ పక్రియలో పారదర్శకత లేకపోవడం, ఈ సమస్య పరిష్కారానికి ఇసి విముఖత చూపించడం వల్ల, అధికార పార్టీ ఎన్నికల సరిహద్దులు తనకు అనుకూలంగా మార్చి, పాలనా పక్రియపై తన ప్రభావం చూపుతోందనే ఆరోపణలు వస్తున్నాయి. భారత ఎన్నికలలో ఇవిఎం ట్యాంపరింగ్ ఆరోపణలు ఎంతో కాలంగా వివాదా స్పదంగా మారాయి. ఈ మధ్య ఓటర్ల జాబితా తారుమారు కీలక అంశం అయింది. అయితే ఇవిఎంల ట్యాంపరింగ్‌కు కచ్చితమైన ఆధారాలు లేవు. ఓట్ల లెక్కింపులో పారదర్శకతను నిర్ధారించే వివి పాట్‌లను విస్తృతంగా ఉపయోగించాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను ఎన్నికల కమిషన్ పట్టించుకోకపోవడం ఎన్నికల వ్యవస్థపై నమ్మకాన్ని క్షీణింపజేస్తోంది. అలాగే ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం సంక్షేమ పథకాలను దుర్వినియోగం చేస్తున్నదనే ఆరోపణలు ఉన్నాయి. ప్రత్యక్ష నగదు బదిలీ, సబ్సిడీతో ఆహారం, ఇళ్ల నిర్మాణ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లను, ముఖ్యంగా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాలను ఆకట్టుకునే సాధనాలుగా మారాయి. ఇలాంటి ఉచిత పథకాలపైనా ఇసి దృష్టి సారించాలి. ఈ పథకాలు పేదల స్థితిగతులను మెరుగుపరచేందుకే అని చెబుతున్నా అధికార,ప్రతిపక్షపార్టీలు మాత్రం వ్యూహాత్మకంగా ఎన్నికలే లక్ష్యంగా ప్రకటనలు చేస్తున్నాయి. ఓటర్ల జాబితా తారుమారు, జెర్రీ మాండరింగ్, ఇవిఎంలపై అనుమానాలు, సంక్షేమ పథకాల దుర్వినియోగాల ప్రభావం భారత ప్రజాస్వామ్య పక్రియ చట్టబద్ధతకు తీవ్ర ముప్పును కలిగిస్తున్నాయి. ఎన్నికల కమిషన్ నిష్పాక్షికంగా వ్యవహరించలేకపోతే ప్రజాస్వామ్యం లేదనే చెప్పాలి. ఎన్నికల వ్యవస్థ పక్షపాత ధోరణితో ఉందన్న ఆరోపణలకు ఇసి జవాబుదారీగా ఉండాలి. సమస్యలపై ఆరోపణలు రాగానే నిజాయితీగా నిలబడాలి. విమర్శలకు జవాబు ఇవ్వాలి. అప్పుడే మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. భారతదేశ ప్రజాస్వామ్య పరిరక్షణకు తక్షణ సంస్కరణలు అవసరం అన్న విషయం గుర్తిస్తేనే మనం మరింత బలంగా మనుగడ సాధించగలం.



## కాశ్మీర్ క్లౌడ్ బస్ట్‌లో 38మంది మృత్యువాత

### భారీ వర్షంతో పలువురికి తీవ్ర గాయాలు

### సహాయక చర్యలకు తిగిన ఎన్‌డిఆర్‌ఎఫ్ దళాలు

శ్రీనగర్,**ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:** జమ్మూకాశ్మీర్ కిష్టావర్ జిల్లా పద్దార్ సబ్ డివిజన్ పరిధిలోని చిషోటీ- గ్రామ పరిసర ప్రాంతంలో గురువారం జరిగిన క్లౌడ బస్ట్‌లో 38 మంది మృత్యువాత పడ్డారని సమాచారం. ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంటన్నారు. మేఘ విస్ఫోటనం కారణంగా సంభవించిన మెరుపు వరదలతో 38 మంది మరణించారు. 75 మంది తీవ్రంగా గాయపడ్డారు. మాచైల్ మాతా యాత్ర మార్గంలో ఈ గ్రామం ఉండడంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. ఇక క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రికి జిల్లా యంత్రాంగం తరలించింది. మరో 70 మందిని సహాయక బృందాలు రక్షించాయి. మేఘ విస్పోటనం అనంతరం చోటు- చేసుకున్న పరిణామాలపై గవర్నర్, సీఎంలతో కేంద్ర మంత్రి అమిత్ షా ఫోన్ చేసి మాట్లాడారు. అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భద్రతా దళాలు, పోలీసులు సంయుక్తంగా ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడించారు. అయితే ఈ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కిష్టావర్ డిప్యూటీ- కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనపై జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వరద కారణంగా 12 మంది మరణించడంపై ఆయన దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. మృతుల కుటు-ంబాలకు సానుభూతి తెలిపారు.

## బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం

### వాయువ్య దిశగా పయనించే అవకాశం

### తీరం వెంబడి 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు

### మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఆదేశాలు

విశాఖపట్నం,**ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:**



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోందని వాతావరణ శాఖ అధికారి వెల్లడించారు. శుక్రవారం ఇది మరింత బలపడి సుస్పష్ట అల్ప పీడనంగా మారే అవకాశం ఉందన్నారు. గురువారం విశాఖపట్నంలో విలేకర్లతో మాట్లాడుతూ.. పశ్చిమ మధ్య వాయువ్య బంగాళాఖాతంలో ఈ అల్పపీడనం కొనసాగుతోందన్నారు. ఇది పశ్చిమ వాయువ్య దిశగా ఉత్తరాంధ్ర - ఒడిశా వైపు కదిలే అవకాశం ఉందని తెలిపారు. రాగల వారం రోజుల పాటు- రాష్ట్రంలో చెదురుమదురు వర్షాలు పడే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు ఒకటి రెండు చోట్ల పడవచ్చని చెప్పారు. ఈ నేపథ్యంలో సముద్ర తీరం వెంబడి 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందన్నారు. దీంతో సముద్రంలో వేటకు వెళ్ల వద్దని మత్స్యకారులకు ఆయన సూచించారు. కళింగపట్నం, భీమునిపట్నం, విశాఖపట్నం, మచిలీపట్నం, గంగవరం, కాకినాడ ఓడరేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశామని వివరించారు. విజయవాడలోని ప్రకాశం బ్యారేజి వద్ద వరద నీరు పెరుగుతోంది. ప్రస్తుత ఇన్, ఔట్ ఎ÷-లో 5,52,640 క్యూసెక్కులుగా ఉంది. మరి కాసేపట్లో 2వ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని సమాచారం. అయితే కృష్ణానదికి వరద పోటు- ఎత్తడంతో.. ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఏ సమయంలోనైనా.. అత్యవసర సహాయం కోసం 112, 1070 నెంబర్లను సంప్రదించాలని కోరింది.

## రేణుకాస్వామి హత్య కేసులో దర్శన్ బెయిల్ రద్దు

### సుప్రీం తీర్పుతో దర్వన్, పవిత్ర గౌడ్‌ల అరెస్ట్

### హైకోర్టు బెయిల్ తీర్పును కొట్టేసిన సుప్రీం -ఇలాంటి కేసుల్లో బెయిల్ సరికాదన్న దర్మాసనం

న్యూఢిల్లీ, **ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:** రేణుకాస్వామి (33) హత్య కేసులో నిందితులైన నటుడు దర్శన్ నటి పవిత్రా గౌడ్‌కు సుప్రీంకోర్టులో గట్టి షాక్ తగిలింది. ఈ కేసులో నిందితుల బెయిల్ రద్దు చేస్తూ తీర్పు వెల్లడించింది. దీంతో అప్రమత్తమైన బెంగళూరు పోలీసులు తీర్పు వెలువడిన గంటల వ్యవధిలోనే వీరిద్దరినీ అరెస్టు చేశారు. తొలుత పవిత్రా గౌడను ఆమె ఇంట్లోనే కస్టడీలోకి తీసుకోగా.. ఆ తర్వాత దర్శన్‌ను అరెస్టు చేశారు.

దర్శన్ బెంగళూరులోని సకెరెహళ్లిలోని తన భార్య ఇంటికి వెళ్లి మీడియా నుంచి తప్పించుకొనేందుకు ఎగ్జిట్ గేట్ ద్వారా లోపలికి ప్రవేశించాడని, తన భార్య, కొడుకును కలిసిన అనంతరం పోలీసులు అరెస్టు చేసినట్టు సమాచారం. చిత్రదుర్గ నివాసి రేణుకాస్వామి హత్య కేసులో నటి పవిత్ర గౌడ, ప్రముఖ నటుడు దర్శన్ ప్రధాన నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో గతేడాది డిసెంబర్‌లో కర్ణాటక హైకోర్టు వీరికి బెయిల్ మంజూరు చేయగా.. దీన్ని రద్దుచేయాలని కోరుతూ కర్ణాటక పోలీసులు గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన సర్వోన్నత న్యాయస్థానం తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. నిందితులను కస్టడీలోకి తీసుకొని త్వరగా విచారణ చేపట్టాలని సర్వోన్నత న్యాయస్థానం అధికారులను ఆదేశించింది. కర్ణాటకలో దర్శన్ అభిమాని రేణుకాస్వామి హత్య కేసు సంచలనంగా



మారిన విషయం తెలిసిందే. పవిత్రకు అసభ్య సందేశం పంపాడన్న కారణంతో అతడిని చిత్రహింసలకు గురిచేసి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో దర్శన్, ఆయన స్నేహితురాలు పవిత్రగౌడ సహా 15 మందిని అరెస్టు చేశారు. రేణుకాస్వామిపై అత్యంత పాశవికంగా దాడి చేసినట్టు- విచారణలో తేలింది. అతడికి కరెంట్ షాక్ కూడా పెట్టినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. దర్శన్ తన అభిమాని రేణుకా స్వామి హత్య కేసులో జైలు పాలైన విషయం తెలిసిందే. కర్ణాటక హైకోర్టు ఉత్తర్వులో చాలా లోపాలు ఉన్నాయని పేర్కొంటూ జస్టిస్ జెబి పార్దివాలా, ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దానిని రద్దు చేసింది. 2024లో బెంగళూరులో అరెస్టు చేసినప్పుడు ఈ హత్య కేసులో నటుడు నిందితుడిగా ఉన్నాడు. పవిత్ర గౌడతో సహా చాలా మంది ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. బెయిల్ మంజూరు, బెయిల్ రద్దుతో సహా ప్రతి అంశాన్ని మేము పరిగణనలోకి తీసుకున్నాము. హైకోర్టు ఉత్తర్వులో తీవ్రమైన లోపభూయిష్టత ఉందని స్పష్టంగా తెలుస్తుంది; ఇది యాంత్రిక పక్రియను ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, హైకోర్టు విచారణకు ముందు దశలో మాత్రమే విచారణ నిర్వహించిందని బెంచ్ పేర్కొంది. దర్శన్‌ను నిర్దోషిగా విడుదల చేయడానికి సరైన కారణం లేదు. హైకోర్టు ఉత్తర్వు ఏకపక్షంగా కనిపిస్తోంది. సాక్షుల వాంగ్మూలాలను హైకోర్టు పరిశీలించింది, ఇది ట్రయల్ కోర్టు పని. ఇంత తీవ్రమైన కేసులో, సమస్యలపై పూర్తి దర్యాప్తు లేకుండా బెయిల్ మంజూరు చేయడం తప్పు, అన్యాయమని వెల్లడించింది. బలమైన ఆరోపణలు, ఫోరెన్సిక్ ఆధారాలు బెయిల్ రద్దుకు మద్దతు ఇస్తున్నాయి. పిటిషనర్ బెయిల్ రద్దు చేయబడిందని ధర్మాసనం పేర్కొంది. దర్శన్, సహ నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు డిసెంబర్ 13, 2024న ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ కర్ణాటక ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలుపై ఈ తీర్పు వెలువడింది. రేణుకా స్వామి హత్య కేసులో జూన్ 11, 2024న అరెస్టు అయ్యారు. ఆయన దాదాపు 7 నెలలు జైలులో ఉన్నారు. తరువాత, డిసెంబర్ 13, 2024న, కర్ణాటక హైకోర్టు ఆయనకు వైద్య కారణాలతో బెయిల్ మంజూరు చేసింది.

## ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు -కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ


నాగపూర్, **ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:**

అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన జరిగిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భారత్-పాకిస్థాన్‌లు విభజనను గుర్తుచేసుకుంటే.. అనివార్య పరిస్థితుల్లోనే నాడు దేశ విభజన జరిగిందని గుర్తించాలని అన్నారు. ఏదో ఒకరోజు మళ్లీ అఖండ దేశంగా భారత్ మారుతుందని గడ్కరీ పేర్కొన్నారు. భారత్‌ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు. నాగ్‌పుర్‌లో రాష్ట్ర నిర్మాణ్ సమితి ఆధ్వర్యంలో



నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. అప్పట్లో భిన్నత్వంలో ఏకత్వం భావనతో భారత్ దూసుకెళ్తోందన్న ఆయన.. సాయుధ బలగాల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆత్మనిర్భరత సాధించడంతోపాటు- విశ్వగురువుగా భారత్ మార్చేందుకు కృషి చేయాలని గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో భారత్ బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుందన్నారు. ఆర్థికంగా, రక్షణ, సైన్స్ అండ్ -టె-క్నాలజీ, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో అగ్రగామిగా ఉండటంతోపాటు- ప్రతి పౌరుడు దేశభక్తితో ఉన్నప్పుడే 'విశ్వగురువు'గా మారుతుందన్నారు.

# పరిగి మండలంలో భూ ప్రకంపనలు..



పరిగి: **ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:** వికారాబాద్ జిల్లా పరిగి మండల పరిధిలోని పలు గ్రామాలలో గురువారం తెల్లవారుజామున 4 గంటలకు స్వల్పంగా భూకంపం వచ్చింది. పరిగి మున్సిపల్ పరిధిలోని టీచర్స్ కాలనీ, న్యాత్‌నగర్, రంగాపూర్, బసిరెడ్డిపల్లి, సోమన్‌గుర్తి గ్రామాలలో మూడు నిమిషాల పాటు భూ ప్రకంపనలు వచ్చినట్లు స్థానికులు తెలిపారు. దీంతో జనాలు భయంతో ఇండ్ల నుంచి బయటికి పరుగులు తీశారు. పూడూరు మండంల సోమన్‌గుర్తి గ్రామంలో వీరన్న వాళల అన్న బుచ్చయ్య ఇళ్లు కూలిపోయింది. భూ కంపం వచ్చినప్పుడు దడ దడ శబ్దం వచ్చిందని గ్రామస్థులు తెలిపారు. ఎవరికి ఏలాంటి ప్రాణ, ఆస్థినష్టం జరగలేదు. ఈ విషయం తెలుసుకున్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, ఆర్డీవో, తహాశీల్‌దార్, ఎంపిడిఓలు కలిసి బసిరెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించారు. స్థానికులతో భూకంపం వచ్చిన విషయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల పగుళ్లు, ఇతర నష్టం జరిగితే వెంటనే గుర్తించాలని అధికారులను ఆదేశించారు.

ప్రజలు ఏలాంటి భయాలకు గురి కావద్దని తెలిపారు. ఈ విషయంపై సైంటీస్ట్‌లతో మాట్లాడి తెలుసుకోవడం జరిగింది. వాళ్లు పరిశీలించి చెబుతారన్నారు. ఇది భూకంపం అయితే మళ్లి రావడం జరుగుతుందన్నారు. సిబ్బందిని అప్రమత్తం చేయడం జరిగింది. స్థానికులకు ఏలాంటి విషయాలు తెలిసిన మాకు చెప్పాలన్నారు. జిల్లాలో ఆగస్టు 17 వరకు ఎక్కవ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అందుకు జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. అత్యవసరం అనుకుంటే తప్ప ఎవరూ బయటికి రావద్దని చెప్పారు. కురుస్తున్న వార్‌సల కారణంగా పర్యటక ప్రాంతాలలో బోటింగ్, ట్రెక్కింగ్‌లు నిలిపి వేయాడం జరిగిందన్నారు. పర్యటకులు ఎవరూ రావద్దని సూచించారు. వర్షాల వల్ల భారీగా ఎప్పొంగుతున్న పరిగి వాగును అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసుచద్ర, తహాశీల్‌దార్ వెంకటేశ్వరీ, వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి :- సిపిఐ



**నందికొట్కూరు, ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు ప్రకాశం జిల్లా ఒంగోలులో జరుగుతున్నాయని మహాసభలలో విద్యార్థి యువజన కార్మిక కర్షక ఉద్యోగ ఉపాధ్యాయులు స్కీమ్ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ నాయకులు రఘురాం మూర్తి శ్రీనివాసులు పిలునిచ్చారు. అనంతరం రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను స్థానిక సిపిఐ కార్యాలయంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 28వ రాష్ట్ర మహాసభలు ప్రకాశం జిల్లా ఒంగోలులో జరుగనున్నాయి. ఈ మహాసభల్లో ఆర్థిక,రాజకీయ, సామాజిక అంశాలపై, ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై దేశ సమైక్యత, సమగ్రత కోసం, విభజన హామీల అమలు కోసం,పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికోసం, పారిశ్రామిక అభివృద్ధి, విద్యార్థి, యువజన, శ్రామిక, మహిళ, దళిత, మైనారిటీల సమస్యలపై ఉద్యోగ,ఉపాధ్యాయ, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్, స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారంకోసం భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించుకుని,సమరశీలపోరాటాలకు సమాయత్తమయ్యేందుకు మహాసభలు వేదిక కానున్నాయని వారు అన్నారు.గోడపత్రికలు విడుదల చేసిన వారిలో సిపిఐ నాయకులు రాముడు ముర్తు,రహమతుల్లా, జగదీష్ తదితరులు ఉన్నారు

# కర్నూలుకు గర్వకారణం

### ఐపీఎస్ అధికారి డా. జి.వి. సందీప్ చక్రవర్తికి 6వ రాష్ట్రపతి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలెంట్రీ అందుకోవడం

**కర్నూలుఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:** కర్నూల్ నగరానికి చెందిన 2014 బ్యాచ్ ఐపీఎస్ అధికారి డా. జి.వి. సందీప్ చక్రవర్తి తన 6వ రాష్ట్రపతి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలెంట్రీ (పి ఎం జి) అందుకున్నారు. ఈ విషయాన్ని రాష్ట్రపతి కార్యాలయం నేడు ప్రకటించింది. ఆగస్టు 15, 2025న న్యూఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ జాతీయ వేడుకల సందర్భంగా ఆయన ఈ మెడల్‌ను స్వీకరించనున్నారు.

ఈ ప్రతిష్టాత్మక అవార్డు ఆయన ధైర్యం, సాహసం మరియు కాశ్మీర్‌లో అనేక ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లలో చురుకైన పాత్ర పోషించడాన్ని గుర్తించి ప్రదానం చేశారు.

కర్నూల్‌లో పుట్టి పెరిగిన డా. జి.వి. సందీప్ చక్రవర్తి, డా. జి.వి. రామ గోపాల్ రావు (రిటైర్డ్ ఆర్ఎంఓ, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్, కర్నూల్) మరియు పి.సి. రంగమ్మ (రిటైర్డ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారి) లయొక్క కుమారుడు. ఆయన మాంటెస్సోరి పబ్లిక్ స్కూల్, ఏ-క్యాంప్, కర్నూల్ లో పాఠశాల విద్యను పూర్తిచేసి, కర్నూల్ మెడికల్ కాలేజ్ నుండి వైద్య విద్య పూర్తిచేశారు. అనంతరం 2014లో భారత పోలీసు సేవ ఐపీఎస్ లో చేరారు.ప్రస్తుతం సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్ ఎస్ పి), శ్రీనగర్‌గా పనిచేస్తున్న ఆయన, గతంలో జమ్మూడ కాశ్మీర్‌లో అనేక కీలక పదవులు నిర్వహించారు:

ASP పూంచ్. SDPO ఊరి.

SDPO సోపోర్. SP ఆపరేషన్స్, బారాముల్లా. SP సౌత్ జోన్,శ్రీనగర్




జిల్లాSP హండ్‌వారా. జిల్లాSP కుప్వారా. జిల్లాSP కుల్గామ్

జిల్లాSP అనంతనాగ్ ఇప్పటివరకు అందుకున్న అవార్డులుడ గౌరవాలు:

1. రాష్ట్రపతి పోలీస్ మెడల్ ఫర్ గ్యాలెంట్రీ- 5 సార్లు
2. జమ్మూ కాశ్మీర్ పోలీస్ మెడల్ ఫర్ గ్యాలెంట్రీ 4 సార్లు.
3. ఇండియన్ ఆర్మీ చీఫ్ కమండేషన్ డిస్క్.
4. నార్తర్న్ ఆర్మీ కమాండ్ కమండేషన్ డిస్క్.
5. జమ్మూ కాశ్మీర్DGP కమండేషన్ డిస్క్.
6. CRPF & ITBP DGP కమండేషన్ డిస్క్- మొత్తం 7 సార్లు

ఈ విజయము తెలుగు ప్రజలకు గర్వకారణం మాత్రమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ యువతకు ఒక ప్రేరణగా నిలుస్తోంది.

# కడపలో ప్రజాస్వామ్యం గెలిచింది

### 40 ఏళ్లుగా ఇక్కడ వైఎస్ కుటుంబం భయపెట్టింది

### రెండు జడ్పీటిసిలు గెల్చుకోవడంతో ప్రజల్లో చైతన్యం -మీడియాసమావేశంలో మంత్రి సవిత

**కడప,ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:** పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచిందని, టిడిపి అభ్యర్థులు భారీ మెజార్టీ సాధించారని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత పేర్కొన్నారు. అభ్యర్థులు గెలిచిన తరవాత ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందులలో 40 ఏళ్లుగా స్థానిక ఎన్నికల్లో వైయస్ కుటుంబం దోచుకోవడం దాచుకోవడం ద్వారా భయపెట్టి గెలిచేదని తెలిపారు. పులివెందులలో బీటెక్ రవి ధైర్యంగా తన భార్యని ఎన్నికల్లో నిలబెట్టారని చెప్పారు. అదే నమ్మకంతో కూటమి సహకారంతో ఆమె భారీ మెజార్టీతో గెలిచిందని పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి ధైర్యంగా ఓట్లు- వేయమని ప్రజలకు చెప్పడంతో వారు ధైర్యంగా వచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటును మొదటిసారి వేశారని తెలిపారు. అవినాష్ రెడ్డి ఇంటింటికి వచ్చి ఓటు వేయమని సేవ్ డెమోక్రసీ అడుగుతుంటే ప్రజలు నవ్వుకున్నారని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి గెలవమని తెలుసుకుని 4 రోజులు నుంచి డ్రామాలాడుతూ ఎన్నికలు రద్దు చేయాలంటున్నారని విమర్శించారు. రెండు స్థానాలు రీపోలింగ్ అన్నారు, మళ్లీ రీపోలింగ్ జరిపారని పేర్కొన్నారు. ఇప్పుడు ఎన్నికలను రద్దు చేయాలని అంటున్నారని తెలిపారు. ప్రజలే వైసిపి ప్రభుత్వాన్ని బైకాట్ చేస్తున్నారనే విషయం జగన్ మోహన్ రెడ్డి తెలుసుకోవాలని చెప్పారు. పులివెందులలో గెలిచిన జగన్మోహన్ రెడ్డి ఏ రోజు కూడా పులివెందులను పట్టించుకున్న పాపానపోలేదని పేర్కొన్నారు. గతంలో బీటెక్ రవి గెలిచారని, ఇప్పుడు తన భార్యను గెలిపించుకున్నారని తెలిపారు. రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జడ్పిటిసి ఎన్నికల విజయం మా యువ నాయకుడు లోకేష్ కు బహుమతిగా ఇస్తున్నామని చెప్పారు. భయపెట్టి గెలిచిన ఎన్నికల స్థాయి నుంచి ప్రజాస్వామ్య పద్ధతిలో గెలిచి చూపించామని



పేర్కొన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ పులివెందులలో క్రూయల్ డెమోక్రసీ నుంచి రియల్ డెమోక్రసీ వచ్చిందని తెలిపారు. వైసిపి అరాచక పాలన, నిధుల దోపిడీతో మా కూటమి పోరాట ఫలితం చంద్రబాబు, మోడీ అభివృద్ధి వల్లే పులివెందుల విజయం అన్నారు. అవినాష్ రెడ్డి, భారతి దగ్గరుండే వివేకానంద రెడ్డిని హత్య చేయించి, పోలీసులను నోరు మూయించిన విషయం బయటకు వచ్చాయని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ఓడిపోయిన వైయస్ కుటుంబానికి సిగ్గుండాలని పేర్కొన్నారు. మళ్లీ మా ప్రభుత్వం వస్తుంది ఏదో పొడుస్తానని విర్రవీగుతు న్నారని, కలలో కూడా జరగదని హితువు పలికారు. మాజీ ఎమ్మెల్సీ బీ-టె-క్ రవి మాట్లాడుతూ ఇది ప్రజా విజయం, జిల్లాలో అందరూ సహకరించారని తెలిపారు. విజయానికి ప్రధానంగా నాలుగు కారణాలు ఉన్నాయని చెప్పారు. చంద్రబాబు సుపరిపాలన, పులివెందులలో ఈరోజు కూడా ప్రజలు స్వేచ్ఛగా ఓటు- వేసిన పరిస్థితి లేదని పేర్కొన్నారు. ప్రజలు స్వేచ్ఛగా వచ్చి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించు కున్నారని తెలిపారు. వారికి డిపాజిట్ కూడా రాలేదని చెప్పారు. వైయస్ కుటుంబం దారుణంగా పులివెందులను పట్టిపీడిస్తోందని, వచ్చే ఎన్నికల్లో కూడా స్వేచ్ఛగా వచ్చి ఓట్లు- వేసి వైసిపిని తీవ్రమైన పదజాలంతో దూషించి ఓడిస్తామని పేర్కొన్నారు. అది వింటే జగన్ మోహన్ రెడ్డి ఆత్మహత్య చేసుకుంటా రని తెలిపారు. టిడిపి పోలీసు బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వైసిపి రాష్ట్రంలో కనుమరుగడం ఖాయమని చెప్పారు. పులివెందుల జడ్పిటిసి గా ఎన్నికైన లతా రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో విజయం సాధించాలని పేర్కొన్నారు. అనంతరం లతారెడ్డిని అభినందించారు. సమావేశంలో ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి, పుత్తా నరసింహారెడ్డి, హరిప్రసాద్, రిత్విక్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌ల కేసు

### దేశవ్యాప్తంగా 17 చోట్ల ఇడి సోదాలు

హైదరాబాద్,**ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:** ఇల్లీగల్ బెట్టింగ్ యాప్ పరిమ్యాచ్ కేసులో హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా ఈడీ 17 చోట్ల సోదాలు చేపట్టింది. హైదరాబాద్‌తో పాటు- ముంబయి, సూరత్, దిల్లీ, నోయిడా, జైపుర్, మధురై, కాన్పుర్‌లలోను సోదాలు జరిగాయి. ఈసందర్భంగా పలు బ్యాంకు ఖాతాల్లోని రూ.110 కోట్లు- ఫ్రీజ్ చేసినట్లు- ఈడీ అధికారులు తెలియజేశారు. డిజిటల్ డాక్యుమెంట్లు-, మ్యూల్ ఖాతాల డెబిట్, క్రెడిట్ కార్డులు, డిజిటల్ పరికరాలను సైతం స్వాధీనం చేసుకొన్నామన్నారు. ముంబయి సైబర్ -కై-ం పోలీస్‌స్టేషన్‌లో పరిమ్యాచ్ డాట్ కామ్ పై నమోదైన కేసు ఆధారంగా మరో కేసు కూడా నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని, ఆన్‌లైన్ బెట్టింగ్ నిర్వాహకులు పెట్టు-బడి పెట్టిన వారి నుంచి ఏడాదిలో రూ.3 వేల కోట్లు- కాజేసినట్లు- ఈడీ పేర్కొంది. మ్యూల్ ఖాతాల్లో నగదు ఉంచి తమిళనాడు మధురైలలో భారీగా నగదు విత్ డ్రా చేసినట్లు- గుర్తించింది. హవాలా రూపంలో డబ్బును యూకేకి పంపి అక్కడ క్రిప్టో కరెన్సీగా మార్చినట్లు- గుర్తించామని ఈడీ అధికారులు పేర్కొన్నారు.

## తెనాలి ముంపు ప్రాంతాల్లో నాదెండ్ల పర్యటన

### పంట నష్టపోయిన రైతులకు భరోసా

గుంటూరు,**ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:** తెనాలి నియోజకవర్గంలోని వరద ముంపు ప్రాంతాల్లో మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటించారు. కొల్లిపర మండలం కరకట్ట లంక ప్రాంతాలు, తెనాలి మండలం గోలి డొంక పంట పొలాలను పరిశీలించారు. పంట నష్టంపై రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ముంపునకు గురైన ప్రాంతాలు, పొలాల వివరాలను అధికారుల ద్వారా మంత్రి సేకరించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. ఆకాల వర్షాలతో రైతులు కొంత ఇబ్బందులు పడుతున్నారు.. 5 నెలల్లో పడాల్సిన వర్షం 2 గంటల్లో పడటం వల్ల కొంత పంట నీట మునిగింది.. ఇప్పటి వరకు 14 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది.. ఇంకా పంట నష్టం వివరాలు రావాల్సి ఉంది.. కృష్ణ వరద నీరుకి రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.. కొల్లిపర మండలంలో కొన్ని గ్రామాలు పంట నష్టం వాటిల్లింది.. ప్రభుత్వం రైతులను, కౌలు రైతులను కూడా ఆదుకుంటుంది.. విత్తనాలపై ప్రభుత్వంతో మాట్లాడి రైతులకు అందిజేస్తామని మంత్రి నాదెండ్ల తెలియజేశారు. అయితే, ముంపు గ్రామాల్లో అన్ని రకాల నిత్యావసర సరుకులు వసతులు రెండు బోట్లు ఏర్పాటు- చేశామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వర్షాల వల్ల ఆరోగ్య సమస్యలు రాకుండా ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు- చేస్తామని వెల్లడించారు. లంక గ్రామాలలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై అధికారులకు సూచనలు చేశాం.. రెండు రోజులుగా భారీ వర్షాలతో జనం ఇబ్బందులు పడ్డారు.. ఇప్పటికే కృష్ణానది తీర ప్రాంతంలోని ప్రజలను అలర్ట్ చేశామన్నారు. లంక గ్రామాలలో ఎటు-వంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టామని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

---------------

## పులివెందులలో ప్రజాస్వామ్యం ఖూనీ

### ఏకపక్షంగా అధికార దుర్వినియోగం

### దీనిని బ్లాక్ డేగా మేము భావిస్తున్నాం -మాజీమంత్రి బొత్స సత్యనారాయణ

విజయనగరం,**ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:** పులివెందుల జెడ్పీటీ-సీ ఉప ఎన్నికలపై మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పులివెందుల ఎన్నికలను ప్రభుత్వం అపహాస్యం చేసింది.. ఎన్నికలు అంటే ప్రభుత్వానికి ఎందుకు భద్రతాభావం కలుగుతుందో చంద్రబాబు చెప్పాలని డిమాండ్ చేశారు. 14 నెలల్లో రాష్ట్రాన్ని ఉద్ధరించానని చెప్పుకునే చంద్రబాబుకే తన పాలనపై నమ్మకం లేదనే విషయం అర్థమవుతోందని పేర్కొన్నారు. ఎంపీ అవినాష్ రెడ్డిని అదుపులోకి తీసుకుంటారు.. కానీ, మంత్రిని మాత్రం విచ్చలవిడిగా తిరగనిస్తారా? అని మండిపడ్డారు. ఇక, పోలీసులు, టీడీపీ కార్యకర్తలు ఓట్ల అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. దౌర్జన్యంతో గెలవాలని చూస్తే ప్రజలు చూస్తు ఊరుకోరు.. ఎన్నికల రోజును 'బ్లాక్ డే'గా మేము భావిస్తున్నామని బొత్స చెప్పుకొచ్చారు. ఇక, పులివెందులలో ప్రజాస్వామ్యం వచ్చిందని కూటమి నేతలు చెబుతున్నారు.. ఏమి వచ్చింది.. ఒక జెడ్పీటీ-సీ ఉంటే ఎంత, పోతే ఎం? అని మాజీమంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. కానీ, ఎన్నికల పక్రియ జరిగిన తీరు మాత్రం అభ్యంతరకరమైనది.. చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యల్లో తప్పేముంది? అందులో టీ-డీపీ వాళ్లు చొక్కాలు చింపుకోవడానికి.. చంద్రబాబు అప్రజాస్వామిక విధానాలు చరిత్రలో నిలిచిపోతాయని చెప్పుకొచ్చారు. త్వరలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో.. మేము పోటీ- పడతామన్నారు. కాగా, ఉఒఏ స్థాయి అధికారి వచ్చి తలుపులు కొట్టడం ఏమిటి? అని ప్రశ్నించారు. దొంగ ఓట్లు- వేసిన వారిపై పోలీసులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు? అని ఎమ్మెల్సీ బొత్స ప్రశ్నించారు. అయితే, 2029 ఎన్నికల కోసం మంత్రి పార్థసారథినీ కాచుకుని కూర్చోమని చెబుతున్నాను అని బొత్స సత్యనారాయణ అన్నారు. ఈవీఎంలు అయితే టాంపరింగ్, బ్యాలెట్ పేపర్ అయితే రిగ్గింగ్ చేస్తామని కూటమి నేతలు పరోక్షంగా సూచిస్తున్నారు.. ఇక, ఆంధ్రప్రదేశ్‌లో 12 శాతం ఓటింగ్ తేడా వచ్చింది.. దానిని రాహుల్ గాంధీ ఎందుకు ప్రస్తావించలేదో వైఎస్ జగన్ ప్రశ్నించారు.. తెలంగాణలో ఉన్నది చంద్రబాబు శిష్యుడు కనుక హాట్‌లైన్‌లో ఉన్నారేమో అన్న భావన జగన్‌ది అని ఆయన అన్నారు.

# వరుసగా నాలుగేళ్లు చదివితేనే లోకల్ స్టేటస్

### విద్యార్థుల స్థానికతపై క్లారిటీ ఇచ్చిన ఏపీ హైకోర్టు

### విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్లు కొట్టివేత

**ఆగస్టు 14, ఆంధ్ర ప్రగతి:**

ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థుల స్థానికత (లోకల్ స్టేటస్) నిర్ధారణపై నెలకొన్న సందిగ్ధతకు ఉన్నత న్యాయస్థానం తెరదించింది. రాష్ట్రంలో ఇంటర్మీడియట్‌తో కలిపి వరుసగా నాలుగేళ్లపాటు విద్యాభ్యాసం చేసిన వారినే స్థానిక అభ్యర్థులుగా పరిగణించాలని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు దాఖలైన పలు పిటిషన్లను కొట్టివేస్తూ కీలక తీర్పు వెలువరించింది.

విద్యా, ఉద్యోగాల్లో స్థానికతను ఎలా గుర్తించాలనే అంశంపై రాష్ట్రపతి ఉత్తర్వుల్లో స్పష్టమైన నిబంధనలు ఉన్నాయని హైకోర్టు ధర్మాసనం గుర్తు చేసింది. ఆ ఉత్తర్వుల ప్రకారం, ఒక విద్యార్థి ఏపీలో వరుసగా నాలుగేళ్లు చదివితేనే స్థానిక హోదా పొందుతారని తేల్చిచెప్పింది. ఈ నిబంధనలకు అనుగుణంగానే అధికారులు స్థానిక అభ్యర్థులను గుర్తించాలని ఆదేశించింది.

గతంలో ఇదే అంశంపై ఉమ్మడి హైకోర్టు ఫుల్‌బెంచ్ ఇచ్చిన తీర్పును కూడా ధర్మాసనం ఈ సందర్భంగా ప్రస్తావించింది. స్థానికత నిబంధనలను సవాలు చేస్తూ పలువురు విద్యార్థులు దాఖలు చేసిన రిట్ పిటిషన్లలో ఎలాంటి పసలేదని పేర్కొంటూ వాటిని కొట్టివేసింది. ఈ తీర్పుతో విద్యార్థుల స్థానికత నిర్ధారణ ప్రక్రియలో స్పష్టత వచ్చినట్లయింది.



# గుట్టుగా సచిన్ కుమారుడి నిశ్చితార్థం..!



భారత మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ ఓ ఇంటివాడు కాబోతున్నాడా.. ఇన్ ఫాక్ట్ ఆ దిశగా తొలి అడుగు వేసేశాడా.. మీడియాలో ఇందుకు సంబంధించిన ఒక అంశం హల్చల్ చేస్తోంది. తాజాగా ఒక ప్రైవేట్ కార్యక్రమంలో అర్జున్ నిశ్చితార్థం జరిగిందని కథనాలు వెలువడ్డాయి. వ్యాపారవేత్తల కుటుంబానికి చెందిన సానియా చందోక్ అనే యువతితో అర్జున్ ఎంగేజ్మెంట్ జరిగిందని సోషల్ మీడియాలో కోడై కూస్తోంది. సానియాతో అర్జున్ ఉన్న ఫోటోలను షేర్ చేస్తూ పలువురు కంగ్రాట్స్ చెబుతున్నారు. అయితే దీనికి సంబంధించి అటు టెండూల్కర్ ఫ్యామిలీ కానీ, ఇటు చందోక్ ఫ్యామిలీ గానీ ఇప్పటివరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో ఈ అంశం హాట్ టాపిక్ గా మారింది. ముంబైకి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రవి ఘాయ్ మనవరాలే ఈ సానియా.. వీళ్లకు చాలా వ్యాపారాలు ఉన్నాయి. హాస్పిటాలిటీ, ఫుడ్ ఇండస్ట్రీలో సంస్థలు ఉన్నాయి. ప్రముఖ కాంటినేంటల్ హోటల్, బ్రూక్లీన్ క్రీమరీ సంస్థలను ఈ కుటుంబమే నిర్వహిస్తోంది. ఇక అర్జున్ తోపాటు అతని సోదరి సారాతో సానియా కలిసి ఉన్న ఫోటోలను నెటిజన్లు సోషల్ మీడియాలో విపరీతంగా షేర్ చేస్తూ, కంగ్రాట్స్ చెబుతున్నారు. ఏదేమైనా త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. ది గ్రేట్ సచిన్ కొడుకైనప్పటికీ, అర్జున్ కెరీర్ అంతంతమాత్రంగానే నడుస్తోంది. 26వ పడిలో ఉన్నప్పటికీ, ఇప్పటివరకు అంతర్జాతీయంగా అరంగేట్రం చేయలేదు. నిజానికి ఐపీఎల్లోనే తను ఏమీ నిరూపించుకోలేదు. మెగా టోర్నీలో ముంబై ఇండియన్స్ తరపున ఆడుతున్నాడు. బేసిగ్గా లెఫ్టార్మ్ పేసర్ అయినప్పటికీ, బ్యాటింగ్ కూడా చేయగలడు. 2023లో ముంబై తరపున అరంగేట్రం చేసిన అర్జున్.. ఆ సీజన్ లో నాలుగు మ్యాచ్ లే ఆడి నిరాశపర్చాడు. ఆ తర్వాత సీజన్ కు తనను ముంబై రిటైన్ చేసుకోగా, కేవలం ఒక్క మ్యాచ్ లోనే ఆడి వికెట్ లెస్ గా నిలిచాడు. ఇక 2025లో తనను తిరిగి ముంబై జట్టే రూ.30 లక్షలకు కొనుగోలు చేసింది. ముంబై టీమ్ మెంటార్ గా సచిన్ ఉండటంతోనే అర్జున్ ను ఆ జట్టు కొనుగోలు చేసిందనే చర్చ కూడా ప్రచారంలో ఉంది. ఇక డొమెస్టిక్ క్రికెట్ లో గోవాకు ఆడే అర్జున్.. 17 ఫస్ట్ క్లాస్ మ్యాచ్ ల్లో 37 వికెట్లు తీశాడు. 532 పరుగులు కూడా సాధించాడు. అలాగే 24 టీ20లు ఆడి 27 వికెట్లతో పాటు 119 పరుగులు కూడా చేశాడు. అలాగే 18 లిస్ట్ ఏ (వన్డే)లు ఆడి, 25 వికెట్లు తీశాడు. 102 పరుగులు చేశాడు. తన ఆటను చూస్తే, సమీప భవిష్యత్తులో టీమిండియాకు ఆడే అవకాశం లేదని పలువురు విశ్లేషకులు పేర్కొంటున్నారు.

## చెన్నై సూపర్ కింగ్స్ చాలా లక్కీ: ఏబీ డివీలియర్స్

సౌతాఫ్రికా యువ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్ ఆస్ట్రేలియాపై సూపర్ సెంచరీ సాధించాడు. ఆస్ట్రేలియా వేదికగా మరారా క్రికెట్ గ్రౌండ్‌లో ప్రత్యర్థి జట్టుతో జరుగుతున్న రెండో టీ20లో ఈ సఫారీ కుర్రాడు అద్భుతంగా ఆడాడు. కేవలం 41 బంతుల్లోనే తన కెరీర్ లో తొలి సెంచరీ నమోదు చేసి ఔరా అనిపించాడు. బ్యాటింగ్‌కు దిగిన మొదటి 25 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసిన.. బ్రెవిస్ ఆ తర్వాత ఆడిన తక్కువ బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. మొత్తంగా 56 బంతుల్లో 12 ఫోర్లు, 8 సిక్సర్లతో చెలరేగి 125 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ సెంచరీ తో తాను ఒక స్టార్ బ్యాటర్ అని నిరూపించుకుంటూ డెవాల్డ్ బ్రెవిస్. అయితే ఈ సఫారీ కుర్రోడు బ్యాటింగ్ కు ఫిదా అయిన దిగ్గజ బ్యాటర్ ఏబీ డివిలియర్స్ ఓ ఆసక్తికరమైన పోస్ట్ చేశాడు. ఈ యువ క్రికెటర్ పై ప్రశంసలు కురిపిస్తూనే ఇతడిని ఐపీఎల్ వేలంలో వదిలేసిన జట్లకు చురకలు అంటించాడు. కాంట్రాక్ట్ ను వదులుకున్న 9 ఐపీఎల్ జట్టు వారి దురదృష్టకరమని అన్నాడు. కేవలం చెన్నై సూపర్ కింగ్స్ జట్టు చాలా లక్కీ అని డివిలియర్స్ పేర్కొన్నాడు. వేలంలో డివాల్డ్ బ్రెవిస్ ని తీసుకోవడానికి ఐపీఎల్ లోని ఇతర జట్టుకు కూడా అవకాశం వచ్చిందని డివిలియర్స్ అన్నాడు. కానీ అతనిపై ఎవరు ఆసక్తి చూపకపోవడంతో చెన్నై సూపర్ కింగ్స్ అతడిని వేలంలో కొనుగోలు చేసింది. అయితే అతను ఐపీఎల్ లో పెద్ద మాస్టర్ అయ్యే అవకాశం ఉందని ఏబీ డివిలియర్స్ తన ఎక్స్ ఖాతాలో చెప్పుకొచ్చాడు.ఐపీఎల్ గత 18వ ఎడిషన్ లో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు దారుణంగా విఫలమైంది. అయితే ఆ జట్టులో బ్రెవిస్ ఒక వరంలా దొరికాడు. జూనియర్ ఎబి డివిలర్స్ గా అతనికి పేరు ఉంది. మెగా ఆక్షన్ లో ఒక్క జట్టు కూడా తనపై ఆసక్తి చూపలేదు. కానీ ఐపీఎల్ 2025 సీజన్ మధ్యలో బ్రెవిస్ ను చెన్నై తీసుకొని పెద్ద జాక్పాట్ కొట్టేసింది. ఆ సీఎస్కే జట్టులో చేరినప్పటి నుంచి ఈ దక్షిణ ఆఫ్రికా యువ క్రికెటర్ చెలరేగి ఆడడం మొదలెట్టాడు. అదే ఫామ్‌ను ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్ లోనూ కొనసాగిస్తున్నాడు బ్రెవిస్.

## లక్నో జట్టును రూ. 7,090 కోట్లకు కొంటే పిచ్చోడిలా చూశారు




### లక్నో జట్టు ఓనర్ సంజీవ్ గోయెంకా



ఐపీఎల్ 2022 సీజన్‌కు ముందు లక్నో సూపర్ జెయింట్స్‌ను రూ. 7090 కోట్లకు కొనుగోలు చేసినందుకు అందరూ తనను పిచ్చోడిలా చూశారని ఆ జట్టు ఓనర్ సంజీవ్ గోయెంకా అన్నారు. కానీ ప్రస్తుతం ఆ జట్టు విలువ రూ. 13,147 కోట్లకు చేరిందని చెప్పారు. ది హండ్రెడ్ లీగ్‌లో కూడా తాను కొనుగోలు చేసిన ఫ్రాంచైజీ విలువ ఇలానే పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఐపీఎల్ 2022 సీజన్‌కు ముందు బీసీసీఐ కొత్త రెండు జట్ల కోసం టెండర్లు ఆహ్వానించగా.. సంజీవ్ గోయెంకా రూ. 7090 కోట్లకు బిడ్ వేసి లక్నో టీమ్‌ను దక్కించుకున్నాడు. మరోవైపు గుజరాత్ టైటాన్స్‌ను సీవీసి క్యాపిటల్స్ అనే సంస్థ రూ. 5,625 కోట్లకే కొనుగోలు చేసింది. లక్నో అదనంగా రూ. 1500 కోట్లు ఖర్చు చేయడంపై అప్పట్లో చాలా మంది విమర్శలు గుప్పించారు. ఆ తర్వాత నాలుగు సీజన్లు ఆడిన లక్నో.. రెండు సార్లు ప్లేఆఫ్స్ చేరింది. అనంతరం సంజీవ్ గోయెంకా తన ఫ్రాంచైజీ సామ్రాజ్యాన్ని విస్తరించారు. సౌతాఫ్రికా 20 లీగ్‌లో డర్బన్ సూపర్ జెయింట్స్, హండ్రెడ్ లీగ్ మాంచెస్టర్ ఒరిజనల్స్ జట్టును కొనుగోలు చేశారు. ఫుట్‌బాల్ లీగ్‌లోనూ సంజీవ్ గోయెంకా పెట్టుబడి పెట్టారు. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో గోయెంకా చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి.'ఐపీఎల్‌లో లక్నో జట్టును రూ. 7090 కోట్లకు కొనుగోలు చేసినప్పుడు ఈ ప్రపంచం నన్ను పిచ్చోడిలా చూసింది. కానీ మూడేళ్లలో ఆ జట్టు విలువ రూ. 13,147 కోట్లకు పెరిగింది. ఐపీఎల్ వంటి టోర్నీ ప్రపంచంలో మరెక్కడా లేదు. హండ్రెడ్ లీగ్ కూడా ఇదే విధంగా ఆదరణ పొందుతుంది. ఆ నమ్మకం నాకుంది. ఇది కేవలం క్రీడతోనే కాకుండా, ఫార్మాట్‌తో పాటు ముఖ్యంగా జట్టుతో ఒక మానసిక బంధాన్ని ఏర్పరుచుకోవడం. అయితే ఇది రాత్రికి రాత్రి జరగదు. ఐపీఎల్ ఈ స్థాయికి చేరుకోవడానికి 18 ఏళ్లు పట్టింది.'అని సంజీవ్ గోయెంకా చెప్పుకొచ్చాడు. ది హండ్రెడ్ లీగ్‌లోని మాంచెస్టర్ ఒరిజినల్స్ జట్టులోని 70 శాతం వాటాను రూ. 855 కోట్లకు సంజీవ్ గోయెంకా కొనుగోలు చేశారు. దాంతో ఆ జట్టు పేరును మాంచెస్టర్ సూపర్ జెయింట్స్‌గా మార్చనున్నారు.

## వన్డేలకు రోహిత్ శర్మ రిటైర్మెంట్

# పలకనున్నాడా..?




ఇదివరకే టెస్టులు, టీ20ల నుంచి రిటైరైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ కూడా వన్డేల నుండి రిటైర్మెంట్ తీసుకోబోతున్నారా తాజా నివేదికలో విషయాలు అభిమానుల్లో ప్రశ్నల్ని రేకెత్తించాయి. ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు మూడు ఫార్మాట్లలో భారత జట్టుకు కెప్టెన్లుగా వ్యవహరించారు, ఇప్పుడు వారు కేవలం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే కొనసాగుతున్నారు. టీ20, టెస్టుల తర్వాత ఇక వన్డే జట్టు పగ్గాలు కూడా యువ ఆటగాళ్ల చేతుల్లోకి వెళ్తాయని రిపోర్ట్ చెబుతోంది. రోహిత్- కోహ్లీ 2027 వన్డే ప్రపంచ కప్ తరువాత రిటైర్మెంట్ ప్రకటిస్తారని ఇప్పటివరకూ అంతా భావించారు. టీ20 ప్రపంచ కప్ 2024 గెలిచిన తర్వాత రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఈ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికారు. ఇంగ్లాండ్ పర్యటనకు ముందు, రోహిత్- విరాట్ కోహ్లీ ఒక వారం వ్యవధిలోనే సుదీర్ఘ ఫార్మాట్ టెస్టులకు వీడ్కోలు పలికారు. దాంతో యువ జట్టు శుభ్‌మాన్ గిల్ సారథ్యంలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లి సత్తా చాటింది. అంతగా అనుభవం లేని ఆటగాళ్లు జట్టులో ఉన్నా సిరీస్ ను 2-2తో డ్రా చేసుకుంది. భారత తదుపరి టోర్నమెంట్ ఆసియా కప్, కాగా సెప్టెంబర్‌లో టీ20 ఫార్మాట్‌లో ఇది నిర్వహిసస్తారు. టీమిండియా తదుపరి వన్డేలు ఆస్ట్రేలియాతో ఉన్నాయి. ఇది అక్టోబర్‌లో షెడ్యూల్ చేశారు. తాజా ఓ మీడియా నివేదిక ప్రకారం, ఈ సిరీస్ వీరిద్దరికీ చివరి వన్డే సిరీస్ అవుతుంది. .మీడియా నివేదికలో, %దీజజ×% వర్గాల సమాచారం ప్రకారం, ప్రస్తుత కెప్టెన్ రోహిత్ శర్మ, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఆస్ట్రేలియా పర్యటన తర్వాత కూడా జట్టులో కొనసాగాలనుకుంటే, వీరిద్దరూ విజయ్ హజారే ట్రోఫీలో ఆడాల్సి ఉంటుంది. డిసెంబర్ చివరిలో ఈ ట్రోఫీ ప్రారంభమవుతుంది.ఇద్దరూ ఈ సంవత్సరం ప్రారంభంలో రంజీ ట్రోఫీ మిగిలిన మ్యాచ్‌లలో ఆడారు. టెస్ట్‌లో పేలవమైన ప్రదర్శన తర్వాత, %దీజజ×% అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడని సమయంలో ఆటగాళ్లు దేశవాళీ టోర్నమెంట్‌లను మిస్ చేయకూడదని నిర్ణయించడమే అందుకు కారణం. ఇందులో కూడా రోహిత్ శర్మ, కోహ్లీలు అంతగా రాణించలేదు. ఈ క్రమంలో ఇద్దరూ కీలకమైన ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌కు కొన్ని రోజుల ముందు వారం రోజుల వ్యవధిలో రిటైర్మెంట్ తీసుకున్నారు.ఆ నివేదికలో పేర్కొన్న సమాచారం ప్రకారం, ఈ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్లు భారత క్రికెట్‌కు రెండు దశాబ్దాలుగా ఎంతో చేశారు. కానీ ఇప్పుడు యువ ఆటగాళ్లకు అవకాశం కల్పించడం, అదే సమయంలో వయసు మీద పడిన.. ప్రదర్శన బాగోలేని వారిని జట్టు నుంచి తప్పించడమై సరైన నిర్ణయమని సెలెక్టర్లు భావిస్తున్నారు. 2027 వన్డే ప్రపంచ కప్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టును సిద్ధం చేయాలంటే ఇలాంటి నిర్ణయాలు తప్పవని సన్నాహాలు చేస్తున్నారు. ఈ నివేదిక ప్రకారం, రోహిత్ శర్మ, కోహ్లీ రెండేళ్ల తరువాత జరగనున్న వన్డే ప్రపంచ కప్ జట్టు కూర్పులో సెట్ అవ్వరు. అంటే వారు ఆస్ట్రేలియాతో సిరీస్ తో పాటు దేశవాలీలో ఆడి రాణిస్తేనే వన్డే వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కించుకుంటారు. లేనిపక్షంలో రిటైర్మెంట్ ప్రకటించాలని మేనేజ్ మెంట్ నుంచి వారికి సంకేతాలు వెళ్లినట్లు సమాచారం. నివేదికలో, వర్గాల సమాచారం ప్రకారం, రోహిత్ శర్మ కోరుకుంటే, అతను కెప్టెన్‌గా ఆస్ట్రేలియాలో తన వన్డే కెరీర్‌ను ముగించవచ్చు. ఇద్దరూ టెస్ట్, టీ20లలో కూడా తమ చివరి మ్యాచ్‌ను కలిసి ఆడారు. ఇద్దరూ చివరిసారిగా ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో ఆడారు, ఇందులో భారత్ విజయం సాధించింది.వన్డే క్రికెట్ ప్రపంచ కప్ 2027 అక్టోబర్ నుండి నవంబర్ మధ్య దక్షిణాఫ్రికా, నమీబియా మరియు జింబాబ్వేలలో నిర్వహించబడుతుంది. విరాట్ నవంబర్ 5న 37 సంవత్సరాలు పూర్తి చేసుకుంటాడు. 2027 ప్రపంచ కప్ నాటికి అతనికి 39 ఏళ్లు వస్తాయి. రోహిత్ శర్మ గత ఏప్రిల్ 30న తన 38వ పుట్టినరోజు జరుపుకున్నాడు, అతను 2027 నాటికి 40 సంవత్సరాలు పైబడతాడు.

## లియాండర్ పేస్ తండ్రి కన్నుమూత



హాకీ దిగ్గజం, ప్రముఖ టెన్నిస్ ప్లేయర్ లియాండర్ పేస్ తండ్రి వేస్ పేస్ (80) కన్నుమూశారు. ఆగస్టు 12న తీవ్ర అనారోగ్యంతో కోల్‌కతాలోని ప్రైవేట్ ఆసుపత్రిలో చేరిన ఆయన, చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. గత కొంతకాలంగా పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నట్టు సమాచారం. 1972 ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన భారత హాకీ జట్టులో వేస్ పేస్ సభ్యుడిగా ఉన్నారు. కుమారుడు లియాండర్ పేస్ టెన్నిస్‌లో అద్భుత విజయాలు సాధించి అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకున్నారు. తుదిశ్వాస విడిచిన వేస్ పేస్ 1972 ఒలింపిక్స్‌లో కాంస్య పతకం గెలుచుకున్న భారత హాకీ సభ్యుడు. వెస్‌కు గత ఏప్రిల్‌లో 80 ఏళ్లు నిండాయి. మాజీ హాకీ దిగ్గజాన్ని కోల్పోవడంతో క్రీడా ప్రపంచం విచారంలో మునిగిపోయింది. హాకీతో పాటు, అతను క్రికెట్, ఫుట్‌బాల్ , రగ్బీ కూడా ఆడాడు. అద్భుతమైన క్రీడా వృత్తికి అతీతంగా మార్గదర్శకుల్లో ఒకరిగా వెస్‌ను అభిమానులు గుర్తుంచుకుంటారు. గోవాలో జన్మించినప్పటికీ, ఆయన తన జీవితంలో ఎక్కువ భాగం కోల్‌కతాలో గడిపాడు. తన క్రీడా జీవితం తర్వాత అతడు స్పోర్ట్స్ మెడిసిన్ చదివాడు. అతడు స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేషన్‌లో కూడా పనిచేశాడు. అతడి ముఖ్యమైన సేవలలో ఒకటి డోపింగ్ నిరోధక అధికారిగా భారత క్రికెట్ నియంత్రణ మండలి లో ఉంది. ఆసియా క్రికెట్ కౌన్సిల్ డేవిస్ కప్ జట్టుతో కూడా అతడు పనిచేశాడు. 1996-2002 వరకు రగ్బీ ఫుట్‌బాల్ యూనియన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగా కూడా పనిచేశాడు. ఏథెన్స్ 2004 ఒలింపిక్స్‌లో భారత హాకీ జట్టుకు జట్టు వైద్యుడిగా కూడా పనిచేశాడు. ముఖ్యంగా, వెస్ కుమారుడు లియాండర్ కూడా 1996 అట్లాంటా ఒలింపిక్స్‌లో కాంస్యం గెలుచుకున్నాడు."నిజమైన క్రీడా దిగ్గజం డాక్టర్ వెస్ పేస్ మరణించారు. మైదానంలో, వెలుపల ఆయన సాధించిన విజయాలు తరతరాలకు స్ఫూర్తినిచ్చాయి. 1972 మ్యూనిచ్ ఒలింపిక్స్ కాంస్య విజేత జట్టు సభ్యుడిగా, ఆయన భారతదేశం గర్వపడేలా చేశారు.

## మా టీం స్వార్థంతోనే ఆడుతుంది

● పాకిస్తాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్



వెస్టిండీస్‌తో జరిగిన కీలకమైన మూడో వన్డేలో పాకిస్తాన్ జట్టు ఘోర పరాజయం పాలైంది. 200 పరుగులకు పైగా భారీ తేడాతో ఓటమిని చవిచూడటంతో, మాజీ క్రికెటర్ల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పాకిస్తాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ ఈ ఓటమిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా జట్టులో ఆటగాళ్ల వ్యక్తిగత ప్రయోజనాల గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. వెస్టిండీస్‌తో పేలవమైన ప్రదర్శన కనబరిచిన పాకిస్తాన్ జట్టుపై అక్తర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "మా కాలంలో మేమంతా ఒక జట్టుగా ఆడేవాళ్లం. దేశం కోసం గెలవడానికి ప్రయత్నించేవాళ్లం. ఒకరిపై ఆధారపడకుండా అందరూ తమ వంతు కృషి చేసేవాళ్లు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. గత 10-15 ఏళ్లుగా ఆటగాళ్లు కేవలం తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసమే ఆడుతున్నారు. వారి సగటును పెంచుకోవడానికి మాత్రమే చూస్తున్నారు" అని అక్తర్ ఘాటుగా విమర్శించారు. "మీరు దేశం కోసం మ్యాచ్‌లు గెలవాలనే తపన చూపించాలి. ఇప్పటికైనా మీరు మారాలి. పరిస్థితులకు అనుగుణంగా ఆడడం నేర్చుకోవాలి. బంతి బాగా కదులుతున్నప్పుడు జాగ్రత్తగా ఆడాలి. మీరు వచ్చి ఆడే పిచ్ అది కాదు. ఆ పిచ్‌ను మీరు ఎక్కడికీ తీసుకెళ్లలేరు" అంటూ పాక్ బ్యాట్స్‌మెన్‌ల ఆటతీరును ఎత్తిచూపారు. ఈ మ్యాచ్‌లో పాక్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్ డకౌట్ కాగా, బాబర్ అజామ్ కేవలం 9 పరుగులకే అవుట్ అయ్యారు. దీంతో పాకిస్తాన్ జట్టు కేవలం 92 పరుగులకే ఆలౌట్ అయ్యింది. ఈ ఓటమితో వన్డే సిరీస్‌ను 2-1 తేడాతో కోల్పోయింది. అయితే, అంతకుముందు జరిగిన టీ20 సిరీస్‌ను పాకిస్తాన్ గెలుచుకోవడం గమనార్హం.

# తనస్టైల్‌తో అదరగొట్టిన కూలీ

## విలనిజం పండించిన అక్కినేనినాగార్జున -కథ కన్నా..కథనంతో సాగించిన తీరు అద్భుతం




రజనీకాంత్ సినిమా అంటే హైప్ సర్వసాధారణం. దానికి తోడు 'కూలీ' సినిమాలో విలన్‌గా చేసింది నాగార్జున. వీరిద్దరితోపాటు అమిర్‌ఖాన్, ఉపేంద్ర స్పెషల్ ఎట్రాక్షన్. ఇక తలైవా సినిమా అంటే అనిరుథ్ మ్యూజిక్‌లో ఏ రేంజ్‌లో రెచ్చిపోతాడో తెలిసిందే. ముఖ్యంగా బ్లాక్‌బస్టర్స్ ఖైదీ, విక్రమ్, లియోల తర్వాత లోకేష్ కనకరాజ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా. అన్నింటినీ మించి రజనీకాంత్‌ని లోకేష్ కనకరాజ్ డైరెక్ట్ చేసిన తొలి సినిమా. ఈ కారణాలు చాలు... 'కూలీ'పై అంచనాలు పెరగడానికి. ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న 'కూలీ' గురువారం థియేటర్లలోకి అడుగుపెట్టాడు. రజనీకనపిస్తే చాలు...కథ ఎలా ఉన్నా అభిమానులు సినిమా చూస్తారు. సైమన్(అక్కినేని నాగార్జు) పేరు మోసిన స్మగ్లర్. విశాఖ షిప్‌యార్డ్‌ని అడ్డాగా చేసుకొని తన కార్యకలాపాలు కొనసాగిస్తుంటాడు. స్మగ్లగూడ్స్, బంగారం ఇల్లీగల్‌గా ఎగుమతీ, దిగుమతులు అతని వృత్తి. అతని అనుంగు అనుచరుడు దయాళ్(సౌబిన్ షాహిర్). సైమన్ ఇల్లీగల్ యాక్టివిటీస్ అన్నీ ఇతని కనుసన్నల్లోనే జరుగుతుంటాయి. మహాక్రూరుడు. ఇదిలావుంటే.. మరణించిన జంతువుల క్రిమేషన్ కోసం రాజశేఖర్(సత్యరాజ్) ఓ ఎలక్ట్రిక్ ఛైర్‌ని తయారు చేస్తాడు. ఇలాంటి ఛైర్ కారణంగా మంచితోపాటు- చెడు కూడా జరిగే అవకాశం ఉందంటూ ప్రభుత్వ ప్రతినిథులు అభిప్రాయపడతారు. దాంతో ఆ ఛైర్‌ని మార్కెట్‌లోకి తెచ్చేందుకు గవర్నమెంట్ పర్మిషన్ ఇవ్వదు. తన శ్రమంతా వృధా అయిపోతుందనుకొని రాజశేఖర్ బాధపడుతున్న సమయంలో అతనికి సైమన్ నుంచి కబురు వస్తుంది. తాను చంపిన శవాలను బూడిద చేసేందుకు ఆ ఛైర్ కావాలంటాడు సైమన్. సహకరించపోతే కూతుళ్లను చంపుతానని బెదిరిస్తాడు. దాంతో కుటుంబం కోసం తప్పక సైమన్‌తో చేయి కలుపుతాడు రాజశేఖర్. సైమన్ చంపిన శవాలను ఆ కుర్చీ సహాయంతో బూడిద చేస్తుంటాడు. తన కుమార్తె ప్రీతి(శ్రుతిహాసన్) రాజశేఖర్‌కు ఈ విషయంలో సహాయం చేస్తుంటుంది. ఇదిలావుంటే.. ఉన్నట్టుండి రాజశేఖర్ మరణిస్తాడు. ఆ మరణవార్త విన్న రాజశేఖర్ ప్రాణస్నేహితుడు దేవా(రజనీకాంత్) షాక్ అవుతాడు. రాజశేఖర్‌ది సహజ మరణం కాదని, అతన్ని కొట్టి చంపారని దేవాకు తెలుస్తుంది. అంతేకాక, రాజశేఖర్ కుమార్తెలు ముగ్గురూ కూడా ప్రమాదంలో ఉన్నారని దేవాకు తెలుస్తుంది. దాంతో తన స్నేహితుడి పిల్లలకు దేవా అండగా నిలుస్తాడు. అసలు రాజశేఖర్‌ని చంపిందెవరు? రాజశేఖర్ పిల్లల్ని దేవా ఎలా కాపాడాడు? అసలు ఈ దేవా ఎవరు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ. ఒక సాధారణ కథా వస్తువుకు, చక్కని కథనాన్ని జోడించి, జనరంజకంగా చెప్పడానికి ప్రయత్నించాడు దర్శకుడు లోకేష్ కనకరాజ్. ప్రథమార్థం ఆడియన్స్ ముందు కొన్ని ప్రశ్నలుంచి, ద్వితీయార్థంలో ఆ చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుకుంటూ సినిమాను ముగించాడు. రజనీకాంత్ క్యారెక్టరైజేషన్ నెక్స్‌లెవల్లో డిజైన్ చేశారు లోకేష్. తనది కాని సమస్యలోకి ఎంటరై, ప్రమాదాలతో ఆడుకుంటూ.. రాజశేఖర్(సత్యరాజ్) కుమార్తెలను కాపాడుకుంటూ వెళ్తున్న దేవాను మనం ఫస్టాఫ్‌లో చూస్తాం. సెంకాడాఫ్‌కు వచ్చే సరికి అసలది తన సమస్యే అని తెలుస్తుంది. అదేంటనేది ఈ కథలో కీ పాయింట్. అయితే.. సినిమాలోని కొన్ని సన్నివేశాలు కృతకంగా అనిపించినా...మొత్తం సినిమా అయితే ఆకట్టుకునేలాగే ఉంది. దేవాగా రజనీకాంత్ నటనకు అభిమానులు ఉర్రూతలూ గిపోవడం ఖాయం. పవర్‌ఫుల్ యాక్షన్ ఎలిమెంట్స్‌తో మరోవైపు ఎమోషన్స్‌తో అదరగొట్టేశారు సూపర్‌స్టార్. ముఖ్యంగా ఫ్లాష్‌బ్యాక్ యాక్షన్ సీక్వెన్స్‌లో వింటేజ్ తలైవాను చూసి తమిళ జనం ఊగిపోవడం ఖాయం. ఇక విలన్ సైమన్‌గా నాగార్జున ఆకట్టుకున్నారు. అందరికీ తెలిసిన ఈ పాయింట్‌కు బలమైన పాత్రలను జోడించి.. కథను మలుపులు తిప్పి.. సాంకేతిక హంగులు జోడించి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన దేవా ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ను సింపుల్‌గా మాటలతో సరిపెట్టేయడం నిరుత్సాహపరుస్తుంది. ఇక సైమన్ (కశగశసిషశ) పాత్రను ముగించిన తీరు.. చాలా సింపుల్‌గా తేల్చిపారేశారు. పతాక ఘట్టాల్లో దాహాగా ఆమిర్ పాత్రను పరిచయం చేసిన తీరు ఆకట్టుకున్నా.. 'విక్రమ్'లో రోలెక్స్ పాత్రతో పోల్చి చూసినప్పుడు ఆ స్థాయి ఎలివేషన్‌ను తాకలేకపోయింది.టైటిల్ పాత్రలో రజనీకాంత్ ఆద్యంతం అలరిస్తారు. తన వయసుకు తగ్గ పాత్రలోనే కనిపిస్తూ.. ఎక్కడా తనలోని స్టైల్‌ను, గ్రేస్‌ను మిస్ చేయకుండా ప్రేక్షకుల్ని మెప్పించే ప్రయత్నం చేశారు. ఆయన్ని ఢీ కొట్టే ప్రతినాయకుడిగా, విలన్ సైమన్ పాత్రలో నాగార్జున జీవించేశారు.


# పరదా సినిమా అందరినీ అకట్టుకుంటుంది

## నటి అనుపమా పరమేశ్వరన్ విశ్వాసం



'పరదా' సినిమాతో ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు నటి అనుపమ పరమేశ్వరన్. ఆమె ప్రధానపాత్రలో ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆగస్టు 22న విడుదలకు సిద్ధమైంది. దీని ప్రచారంలో భాగంగా వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ అనుపమ తన కెరీర్‌కు సంబంధించిన విషయాలను పంచుకుంటున్నారు. తాజాగా ఆమె మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఇప్పుడు తాను ఎంతో మారినట్లు- చెప్పారు. ఇండస్ట్రీలో కొనసాగడం చాలా కష్టం. ఒక్కోసారి హీరోయిన్స్ అడిగే చిన్న చిన్న విషయాలను కూడా చిత్రబృందం సీరియస్‌గా తీసుకుంటుంది. గతంలో ఇలాంటి సంఘటనలు చాలా ఎదుర్కొన్నాను. వాళ్లకు నచ్చని విషయాలు చెబితే వెంటనే పొగరు అని అంటారు. చిత్రీకరణ అనుకున్న సమయానికి ఎందుకు ప్రారంభించలేదని అడిగితే యాటిట్యూడ్ ఉందని అంటారు. గతంలో ఇలాంటివి నేను ఎన్నో చూశాను. ఉదయం 7 గంటలకల్లా రెడీ అయితే.. 9.30 వరకు చిత్రీకరణ ప్రారంభించరు. కో స్టార్స్ ఆలస్యంగా వస్తారని తెలిసినా.. నేను మాత్రం ఏడు గంటలకల్లా సిద్ధంగా ఉండాలి. వాళ్ల కోసం గంటన్నర ఎదురుచూడాలి. ఇదే విషయాన్ని టీ-మ్‌ను అడిగితే పొగరు ఎక్కువైంది అని అంటారు. అలా ఎవరైనా అంటే ఒకప్పుడు బాధపడేదాన్ని.. ఇప్పుడు పట్టించుకోవడం మానేశాను అన్నారు. ఆ గంటన్నరలో సినిమాకు సంబంధించిన ఎన్నో విషయాలు చర్చించుకోవచ్చు. ఇదే విషయం దర్శకనిర్మాతలతో చెబితే 'నా డబ్బులు కదా నీకెందుకు' అంటారు. ఒకవేళ ఇదే విషయం హీరోలు చెబితే వాళ్లకు ఇలాంటి సమాధానం చెప్పరు. ఇండస్ట్రీలో మాత్రమే కాదు.. బయట కూడా ఇదే పరిస్థితి ఉంది. మహిళలను ఇలానే చూస్తారని అనుపమ పరమేశ్వరన్ తెలిపారు. 'పరదా' కచ్చితంగా హిట్ కావాలని తాను కోరుకుంటు-న్నట్లు- చెప్పారు. కమర్షియల్‌గా హిట్ అయితేనే భవిష్యత్తులో ఇలాంటి చిత్రాలు మరిన్ని వస్తాయని అన్నారు.

# మృణాల్ కి కౌంటర్ ఇచ్చిన బ్యూటీ



మృణాల్ ఠాకూర్ ప్రస్తుతం తెలుగుతో పాటు హిందీ ఇతర భాషల్లోనూ వరుస సినిమాలు చేయడం వల్ల బిజీ హీరోయిన్‌గా పేరు సొంతం చేసుకుంది. సుదీర్ఘ కాలం పాటు ఇండస్ట్రీలో స్ట్రగుల్స్ ఎదుర్కొన్న మృణాల్ ఠాకూర్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంది. సోషల్ మీడియాలో ఆమె రెగ్యులర్‌గా ఏదో ఒక కారణం వల్ల వివాదాస్పదం అవుతూనే ఉంటుంది. తాజాగా మృణాల్ ఠాకూర్ గతంలో చేసిన ఒక వ్యాఖ్య కారణంగా తీవ్రంగా విమర్శలు ఎదుర్కొంటూ వార్తల్లో నిలుస్తోంది. దాదాపు పదేళ్ల క్రితం మృణాల్ ఒక కార్యక్రమంలో భాగంగా అర్జిత్ తనేజాతో మాట్లాడుతున్న సమయంలో కండలు తిరిగిన అమ్మాయిని పెళ్లి చేసుకుంటావా అంటూ ప్రశ్నించింది. అదే సమయంలో ఆమె బిపాసా ను బాడీ షేమింగ్ చేసింది. సొంత బ్రాండ్ ఉన్న సచిన్ కాబోయే కోడలు బాడీ షేమింగ్ వ్యాఖ్యలతో మృణాల్ వివాదాస్పదం ఆ సమయంలో మృణాల్ కి పెద్దగా ఫేమ్ లేదు, ఆ వ్యాఖ్యలను జనాలు పెద్దగా పట్టించుకోలేదు. ఎప్పుడైతే ఆమెకు ఫేమ్ వచ్చిందో, ఎప్పుడైతే ఆమె సినిమాలు జనాల్లోకి వస్తున్నాయో అప్పటి నుంచి బిపాసా గురించి మృణాల్ చేసిన వ్యాఖ్యలు సైతం మళ్లీ వార్తల్లోకి రావడం మొదలు అయింది. జనాలు ఆమె యొక్క వ్యాఖ్యలను తిరిగి షేర్ చేయడం ద్వారా వివాదాస్పదం అయింది. ఒక అమ్మాయి అయ్యి ఉండి మరో అమ్మాయి గురించి అలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంత వరకు కరెక్ట్ అంటూ విమర్శలు చేసిన వారు చాలా మంది ఉన్నారు. బిపాసా వంటి స్టార్ హీరోయిన్, ఆమె ఫిజిక్ ఎంతో మందికి ఆదర్శంగా ఉంటుంది. అలాంటి హీరోయిన్‌ను ఎలా మీరు బాడీ షేమింగ్ చేస్తారు అంటూ ట్రోల్స్ మొదలు అయ్యాయి. బిపాసా సోషల్ మీడియా పోస్ట్ వైరల్ మృణాల్ వ్యాఖ్యల గురించి ఇన్ని సంవత్సరాలు పట్టించుకోని బిపాసా ఎట్టకేలకు స్పందించింది. బాడీ షేమింగ్ గురించి మృణాల్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ అన్నట్లుగా బిపాసా సోషల్ మీడియా ద్వారా స్పందించింది. బలమైన మహిళలు ఒకరిని ఒకరు ప్రోత్సహించుకుంటారు, అందమైన స్త్రీలు మనం బలంగా ఉండాలి అనుకుంటారు.

# ఇద్దరు హీరోల చిత్రం వార్-2

## హృత్రిక్‌తో పోటీపడి నటించిన ఎన్టీఆర్




ఈ ఏడాది ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురు చూస్తున్న భారతీయ సినిమాల్లో 'వార్ 2' ఒకటి. హృత్రిక్ రోషన్ సినిమా అయినా, ఎన్టీఆర్ ఉండడంతో కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్‌రాజ్ ఫిల్మ్స్; స్పై యూనివర్స్‌లో భాగంగా రూపొందిన ఈ ఫ్రాంఛైజీలోకి ఎన్టీఆర్; రావడంతో తెలుగు వారికి మరింత ప్రత్యేకంగా మారింది. అత్యంత భారీ చిత్రం 'బ్రహ్మాస్త్ర తర్వాత అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ థ్రిల్లర్ అద్భుతమనే చెప్పాలి. మాజీ ఏజెంట్ కబీర్ (హృతిక్ రోషన్) దేశం దృష్టిలో ఓ ద్రోహి. రా విభాగానికి చీఫ్ అయిన కల్నల్ సునీల్ లూథ్రా (అశుతోష్ రాణా)కి ఒకప్పుడు నమ్మిన బంటు-. అలాంటి కబీర్ రా కళ్లుగప్పి అజ్ఞాతంలో గడుపుతుంటాడు. ఓ కాంట్రాక్ట్‌లో భాగంగా జపాన్‌లో అత్యంత శక్తిమంతమైన ఓ వ్యక్తిని అంతం చేస్తాడు. ఆ తర్వాత అతనిపై కలి కార్టెల్ అనే ఓ అజ్ఞాతమైన అసాంఘిక శక్తి కన్నేస్తుంది. కబీర్‌ని తన కార్టెల్‌లో భాగం చేసుకుని భారతదేశాన్ని గుప్పెట్లోకి తీసుకోవాలనేది కలి పన్నాగం. ఆ కార్టెల్ మొదట కబీర్‌కి ఓ టాస్క్ అప్పజెబుతుంది. తనకి గాడ్ ఫాదర్ లాంటి సునీల్ లూథ్రాని అంతం చేయాలనేదే ఆ టాస్క్. చెప్పినట్టే ఆ పనిని పూర్తి చేస్తాడు కబీర్. దాంతో కబీర్‌ని ఎలాగైనా పట్టుకోవాలని రా కొత్త చీఫ్ విక్రాంత్ కౌల్ (అనిల్ కపూర్), భారత ప్రభుత్వం సోల్జర్ విక్రమ్ చలపతి (ఎన్టీఆర్) నేతృత్వంలో ఓ బృందాన్ని రంగంలోకి దింపుతుంది. ఆ బృందంలో లూథ్రా కూతురు వింగ్ కమాండర్ కావ్య లూథ్రా (కియారా అద్వాణీ) కూడా ఒకరు. మరి కబీర్ కోసం విక్రమ్ బృందం మొదలుపెట్టిన వేట ఎలా సాగింది? కబీర్ దేశద్రోహిగా ఎందుకు మారాడు? అతనికీ, కావ్యకీ ఉన్న సంబంధం ఏమిటి? కబీర్... లూథ్రాని చంపడం వెనక ఇతర కారణాలేమైనా ఉన్నాయా? కబీర్‌కి విక్రమ్ ఎవరో తెలిశాక ఏం చేశాడు? కలి కార్టెల్ వెనకున్న అజ్ఞాత శక్తులు ఎవరు? తదితర విషయాలు ఆసక్తికరంగా మలిచారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచీ ఈ కథలో హీరో ఎవరు? విలన్ ఎవరనే ప్రశ్నే ఎక్కువగా అభిమానుల నుంచి వ్యక్తమైంది. అయితే ఇది హీరో విలన్ల కథ కాదు, ఇద్దరు హీరోల కథ అని ఆరంభ సన్నివేశాలతోనే చెబుతూ సినిమాని మొదలుపెట్టాడు దర్శకుడు. ఇద్దరు హీరోల పరిచయ సన్నివేశాలు విజిల్స్ కొట్టిస్తాయి. జపాన్‌లో హృతిక్ ఫైట్, నౌకలో ఎన్టీఆర్ యాక్షన్ ప్రథమార్థంలో కీలకం. కబీర్ కోసం సోల్జర్ విక్రమ్ వేట మొదలు పెట్టినప్పటి నుంచి అసలు సిసలు వార్ మొదలవుతుంది. వారిద్దరూ ఒకరికొకరు ఎదురుపడటం, ఆ నేపథ్యంలో యాక్షన్ సన్నివేశాలు థ్రిల్‌ని పంచుతాయి. ముఖ్యంగా స్పెయిన్‌లో సాగే ఛేజింగ్, విరామానికి ముందు ఆకాశంలో విన్యాసాలు కట్టిపడేస్తాయి. విరామానికి ముందు సన్నివేశాల్లో మలుపు ద్వితీయార్థంపై ఆసక్తిని రేకెత్తిస్తాయి. ప్రథమార్థంలో యాక్షన్ హంగామానే ఎక్కువగా అనిపించినా, ద్వితీయార్థంలో కథలో భావోద్వేగ కోణాన్నీ ఆవిష్కరించే ప్రయత్నం చేశారు. విక్రమ్‌కీ, కార్టెల్‌కీ మధ్య సన్నివేశాలు ద్వితీయార్ధానికి హైలైట్. ఇవన్నీ ఒకెత్తయితే, పతాక సన్నివేశాలు మరో ఎత్తు. రా విభాగం దావోస్‌లో ఒక పక్క ప్రధానిని రక్షించడం, మరోవైపు విక్రమ్, కబీర్ కలిసి చేసే అంతిమ పోరాటం ప్రేక్షకుడిని లీనం చేస్తాయి. పతాక సన్నివేశాల్లో భావోద్వేగాలూ ఆకట్టుకుంటాయి. కథని ముగించిన తీరు కూడా మెప్పిస్తుంది. కబీర్ పాత్రలో హృతిక్ కనిపించడం కొత్త కాదు. 'వార్'కి కొనసాగింపుగా, ఆ పాత్రని అంతే సమర్థంగా ఇందులో పోషించాడు. యాక్షన్ హీరోగా ఆయన ÷-టసైల్, ఎన్టీఆర్‌తో కలిసి చేసిన పోరాటాలు, సలామ్ అనాలి పాటలో డ్యాన్స్‌లు ఆకట్టుకుంటాయి. ఎన్టీఆర్ యాక్షన్ అవతారం ఈ సినిమాకి మరొక ప్రధాన ఆకర్షణ. ఇందులోని విక్రమ్ పాత్రలో ఒదిగిపోయారు. కియారా అద్వాణీ ఊపిరి ఊయలగా పాటలో తన అందంతో కట్టిపడేస్తుంది. అశుతోష్ రాణా, అనిల్ కపూర్, వరుణ్ బదోలా పాత్రలూ మెప్పిస్తాయి. సినిమా మొత్తం ప్రధానంగా హృతిక్, ఎన్టీఆర్ చుట్టూనే సాగుతుంది. దాంతో మిగిలిన పాత్రలకి పెద్దగా ప్రాధాన్యం దక్కలేదు.

# కేవలం 50లకే సితారే జమీన్ పర్ స్ట్రీమింగ్

బాలీవుడ్ నటుడు, మిస్టర్ ఫర్ఫెక్ట్ ఆమిర్‌ఖాన్ ప్రధాన పాత్రలో నటించిన 'సితారే జమీన్ పర్' చిత్రం ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. పాపులర్ స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్ అయిన యూట్యూబ్ లో కేవలం రూ.100లకే ఈ సినిమా ప్రస్తుతం పేపర్-వ్యూ మోడల్‌లో స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ సినిమాపై మరో బంఫర్ ఆఫర్‌ని ప్రకటించింది చిత్రయూనిట్. ఇండిపెండెన్స్ డే కానుకగా.. ఈ సినిమాను కేవలం రూ.50లకే అందుబాటులో ఉంచుతున్నట్లు- ప్రకటించింది. దీంతో ఈ సినిమాను చూడాలనుకునేవారు యూట్యూబ్‌లో కేవలం రూ.50 చెల్లిస్తే సరిపోతుంది. ఈ ఆఫర్ ఆగష్టు 15 నుంచి 17 వరకు ఉంటుందని తెలిపింది. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించిన ఈ సినిమాలో జెనీలియా కథానాయికగా నటించారు. ఆమిర్‌ఖాన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఆమిర్‌ఖాన్, అపర్ణ పురోహిత్ ఈ చిత్రాన్ని నిర్మించారు. లాల్ సింగ్ చద్దా వంటి డిజాస్టర్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని ఆమిర్ ఈ సినిమా చేయడంతో మూవీపై మంచి అంచనాలు ఏర్పడంతో పాటు- మంచి కలెక్షన్లు రాబట్టింది.




# పుష్ప పాటకు బాలయ్య స్టెప్పులు

బాలయ్య మరోసారి తన ఎనర్జీతో అభిమానులను ఉర్రూతలూగించారు. ప్రముఖ నిర్మాత, 'ఆహా' ఓటీటీ అధినేత అల్లు అరవింత్ కలిసి ఓ కార్యక్రమంలో పాల్గొన్న బాలయ్య, వేదికపై తెగ సందడి చేశారు. ఈ ఈవెంట్‌లో బాలయ్య, అరవింద్ సహా పలువురు ప్రముఖులు ఫుల్ ఫార్మల్ డ్రెస్‌లో స్టేజ్ పై కనిపించారు. మరింత విశేషం ఏంటంటే, వీరంతా మెడలో నిమ్మకాయల హారాలు ధరించి కనిపించారు. ఇక ఈ కార్యక్రమంలో పుష్ప2కి సంబంధించిన ఎనర్జిటిక్ పాట ప్లే అయ్యే క్రమంలో, బాలయ్య తనదైన స్టైల్‌లో తొడకొడుతూ, చిల్ అవుతూ ఆడియన్స్‌కి వినోదం పంచారు. ఇక వేదికపై ఉన్నవారందరూ 'పుష్ప' సినిమా సిగ్నేచర్ మూవ్‌ను రిపీట్ చేస్తూ సర్‌ప్రైజ్ చేశారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'బాలయ్య బాబు తగ్గేదేలే!' అంటూ నెటిజన్లు కామెంట్లు- పెడుతున్నారు. 'ఆహాసలో బాలయ్య హోస్ట్‌గా బాగా హిట్ అయిన టాక్ షో 'అన్‌స్టాపబుల్ విత్ ఎన్బీకే' కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ షో ద్వారా బాలయ్య టీ-వీ ఆడియన్స్‌కూ మరింత దగ్గరయ్యారు. ఈ నేపథ్యంలో, బాలయ్య - అల్లు అరవింద్ ఒకే వేదికపై కనిపించడం ఫ్యాన్స్‌కు హుషారు తెప్పించింది. వీరిద్దరూ కలసి ఓ సినిమా చేయాలన్న డిమాండ్ సోషల్ మీడియాలో ఊపందుకుంటోంది.

